




ఆంధ్రభూమి

# సినిమా పత్రిక


2-1-1982
వెల రూ. 1-25

'హంస' అవార్డులు



A DASHING MOVIE WITH A TOUCH OF CLASS
THARAKAPRABHU ADS
శ్రీ క్రాంతి చిత్ర
కిరాయి రౌడీలు
DARE DEVILS COMING IN DECEMBER
నిర్మాత: క్రాంతికుమార్
దర్శకత్వం: ఎ.కోదండరామిరెడ్డి
సంగీతం: చక్రవర్తి
కెమెరా: వెంకట్
ఎస్.ఎస్.ఎ.పి. • వియంసి


విష్ణుప్రశాంత్
మూవీస్
నివురుగప్పిన
నిప్పు
DIMPLE
దర్శకత్వం:
అడుసుమిల్లి లక్ష్మీకుమార్
కె. బాపయ్య



డా. యమ్. ప్రభాకరరెడ్డి సమర్పించు
శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్ పిక్చర్స్
గృహప్రవేశం
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: యడవల్లి విజయేంద్రరెడ్డి
స్క్రీన్‌ప్లే- దర్శకత్వం: బి. భాస్కరరావు

## సినిమాపత్రిక - బొంబే డయింగ్

# అందాలపోటీ

సుప్రసిద్ధ టెక్స్టయిల్ సంస్థ బొంబే డయింగ్ సహకారంతో సినిమాపత్రిక ఉత్సాహవంతులయిన యువతీయువకులకు అందాల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి సంతోషిస్తున్నాము.

........ * పోటీ నియమనిబంధనలు * ........

1. పోటీలో 16-22 మధ్య వయసు గల యువతీయువకులు మాత్రమే పాల్గొనాలి.
2. ఈ క్రింది ఇచ్చిన కూపన్‌లో వివరాలు పూర్తిచేసి దాంతోపాటు ఒక పాస్‌పోర్టు సైజు (బస్ట్), ఒక కార్డు సైజు (ఫుల్) ఫోటో పంపించాలి.
3. ఆ వారం వచ్చిన ఫోటోలలో బాగున్నవాటిని కొన్ని వారం, వారం సినిమాపత్రికలో ప్రచురిస్తూ ఉంటాం.
4. ఎన్నిక పాఠకులదే. ఈ సందర్భంగా పాఠకులు పాల్గొనడానికి ఒక పోటీని కూడా ఏర్పాటు చేస్తున్నాము. ఈ వివరాలు పాఠకుల పోటీ ప్రకటనలో ఇస్తాము
5. అందాలపోటీ తుది ఎన్నిక హైదరాబాద్‌లో జరుగుతుంది. పోటీలో ఎన్నికయిన వారికి బొంబే డయింగ్, సినిమాపత్రికల తరపున అత్యంత ఆకర్షణీయమైన సన్మానం ఉంటుంది.
6. యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొని ఈ పోటీని విజయవంతం చెయ్యగోర్తాము
7. ఎన్నికయినవారికి ఈ క్రింది బొంబే డయింగ్ షోరూమ్స్ వారు బహుమతులు ఇస్తారు

- ★ అన్నపూర్ణ, చిక్కడపల్లి. హైదరాబాద్.
- ★ శ్రీలక్ష్మి, స్టేషన్ రోడ్. కొత్తగూడెం
- ★ పూర్ణచంద్ర, వై. వి. స్ట్రీట్. కడప,
- ★ కల్యాణ్, ప్రకాశంరోడ్, ఖమ్మం,
- ★ కుందన్స్, లక్డీకాపూల్, హైదరాబాద్.
- ★ లక్ష్మి, సుభాష్‌రోడ్, అనంతపూర్
- ★ శారద, గాంధీరోడ్, తిరుపతి.
- ★ బిందియా. జవహర్ రోడ్, నిజామాబాద్.

సినిమా పత్రిక-బొంబే డయింగ్
అందాల పోటీ

పేరు ______________________________

అడ్రసు ______________________________

______________________________

______________________________

వయస్సు ________ ఎత్తు ________ బరువు ________

ఎడిటర్
పబ్లిషర్
టి. చంద్రశేఖరరెడ్డి

❋

డెప్యూటీ ఎడిటర్
సి. కనకాంబరరాజు

❋

చీఫ్ రిపోర్టర్
మోహన్‌కుమార్
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
పి. శేషగిరిరావు
సర్కులేషన్ మేనేజర్
ఎ. వి. యల్. నరసింహారావు

ఆంధ్రభూమి
సినిమా పత్రిక
పోస్టు ద్వారా
సంవత్సర చందా రు. 67.00
ఆరు నెలలకు రు. 33.80.

అడ్రసు
36, సరోజినిదేవి రోడ్డు
సికిందరాబాదు 500 003
ఫోన్ : 76346

మద్రాసు ఆఫీసు
46, హబిబుల్లారోడ్డు
టి. నగర్, మద్రాసు 600017

విజయవాడ ఆఫీసు
28_6_2 కాంగ్రెస్ ఆఫీసురోడ్డు
విజయవాడ 520002
ఫోన్ : 63585



ఆంధ్రభూమి
# సినిమా పత్రిక

1 సంపుటి 2-1-1982 సంచిక 2


## హైదరాబాదులో సినిమా పరిశ్రమ

ఈ మధ్య రాజధానిలో చలనచిత్ర రంగానికి సంబంధించిన కొన్ని ఉత్సవాల కారణంగా ప్రభుత్వంలో ఉత్సాహం కనిపిస్తున్నది.

అంజయ్యగారి ప్రభుత్వం సినిమా పరిశ్రమను అసలు పట్టించుకోవడం లేదనే అపవాదు ఒకటి వుంది.

ఈ అపవాదును పక్కకునెడుతూ సినిమాకు సంబంధించిన అనేక కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొనడం సినిమా పరిశ్రమలోని పెద్దలకు గొప్ప సంతృప్తిని కలిగించింది.

హైదరాబాదులో ప్రాంతీయ సెన్సారుబోర్డు కార్యాలయం గురించిన వార్త మరింత ప్రోత్సాహకరంగావుంది.

మొత్తంమీద హైదరాబాదులో సినిమాపరిశ్రమ అభివృద్ధికి ఇప్పుడిప్పుడే స్థూలంగా అనుకూలవాతావరణం ఏర్పడుతున్న ఛాయలు కనిపిస్తున్నాయి.

హైదరాబాదులో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి అనేమాట ఈనాటిదికాదు. చాలాకాలంగా వుంటున్నదే. వార్తల్లోను, వ్యాఖ్యల్లోనూ ప్రచారం సంపాదించినంతగా ఈ అభివృద్ధి కార్యరూపంలో లేకపోవడానికి చాలా కారణాలు కనిపిస్తున్నాయి.

ఈ అభివృద్ధి మందకొడిగావుండటానికి కారణం పరిశ్రమ అని ప్రభుత్వమూ, ప్రభుత్వం అని పరిశ్రమా అనుకోవడం పరిపాటి అయిపోయింది.

ప్రభుత్వమూ పరిశ్రమా కలసి సంప్రదింపులు జరిపితే ఈనమస్య ఇంత కాలం ఇలా వుండి వుండేదికాదు.

ఆంధ్రప్రదేశ్‌లో ఫిలింపరిశ్రమ అభివృద్ధికావాలని ప్రభుత్వం నిజంగా ఆశించినట్లయితే అటు ప్రభుత్వం తరపున ఇటు పరిశ్రమ తరపునా కొందరు ముఖ్యమైనవారితో ఒక కమిటీనివేసి కష్టనష్టాలగురించి చర్చలు జరుపుకోవచ్చు.

ఇటువంటి చర్చలకు పరిశ్రమ ఎప్పుడూ సిద్ధమే. ఈ విషయంలో ప్రభుత్వమే ముందంజవెయ్యవలసిన ఆవశ్యకత కనిపిస్తూంది.

సినిమా పరిశ్రమ కూడా ఒక పరిశ్రమ అని తలచినప్పుడు మిగతాపరిశ్రమలలాగా ఈ పరిశ్రమ ఎప్పుడో అభివృద్ధి చెందివుండేది. ఇప్పుడైనా మించిపోయిందిలేదు.

1982 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్రపరిశ్రమ అభివృద్ధికి ఆశాజనకమైన సంవత్సరంగా భావించుదాం.

టి. చంద్రశేఖరరెడ్డి

## ఈ వారం విశేషాలు


* హిందీలో ఎన్ని అవకాశాలువచ్చినా తెలుగు చిత్రాలకే ప్రాముఖ్యత
38 — జయప్రద





* సినిమా పత్రిక విడుదల సందర్భంగా రవీంద్ర భారతిలో హంస అవార్డుల ప్రదానోత్సవం విశేషాలు
8



* కొత్త సంవత్సరంలో ఎన్టీఆర్ 14

* శ్రీదేవి షూటింగ్ అనుభవం 22



* సినిమా అందాలు ప్రత్యేక ఆకర్షణ 24
* విదేశీ విచిత్రం 19
* వర్ధమాన తార జయశీల 46
* రాజ్యలక్ష్మి తొలి మలుపు 17


## వచ్చేవారం

* తెలుగు చిత్రాల్లో నటించను
— రజనీకాంత్






* వివాహానికి నటజీవితానికి సంబంధం లేదు
జయసుధ

### వెండితెర వెనుక * డి.వి.నరసరాజు

ప్రేక్షకులకు వెండితెరమీద విశేషాలు మాత్రమే తెలుస్తాయి. తెర వెనుక జరిగే విశేషాలను ఆసక్తికరమైన సంఘటనలతో ప్రముఖ సినీరచయిత డి. వి. నరసరాజు వారం వారం మీకోసం రానే ప్రత్యేక రచన.

# సినిమాపత్రిక విడుదల సందర్భంగా 'హంస' అవార్డులు





ఆంధ్రభూమి నుంచి 'సినిమా పత్రిక' వెలువడుతుందనగానే అందరిలోను ఎంతో ఉత్సాహం. అందుకు కారణం అతి స్వల్ప కాలంలోనే అత్యధిక పాపులారిటీ గడించిన ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక రెపుటేషన్.

ఆంధ్రభూమి సినిమా పత్రిక ఆవిష్కరణ సందర్భాన్ని పురస్కరించుకుని హంస అవార్డుల్ని ప్రవేశపెట్టింది తొలిసారిగా డక్కన్ క్రానికల్ యాజమాన్యం. ఈ అవార్డుల ప్రకటన కూడా జనంలో ఎంతో కుతూహలాన్ని కలుగజేసింది. ఈ అవార్డుల్లో ఉత్తముల ఎన్నిక కోసం లక్షలాది పాఠకులు అమితోత్సాహంతో పాల్గొన్నారు. పాఠకులే న్యాయనిర్ణేతలుగా వున్న యీ అవార్డుల ఫలితాల ప్రకటన వెలువడగానే సర్వత్రా తమ హర్షామోదాల్ని వెలిబుచ్చారు.

## ఫంక్షన్

అవార్డుల ఫంక్షన్ రెండు మూడు రోజులుందనగా మద్రాసు సినిమా పరిశ్రమలో కూడా సంచలనం ప్రారంభం అయింది. సినిమా పత్రిక మద్రాస్ స్టాఫ్ యీ కార్యక్రమాల్ల నిమగ్నులు అవడం, విజేతల్ని కలుసుకుని వారికి ప్రోగ్రాముల వివరాల్ని అందజేస్తుండడం. ఈ అవార్డుల కార్యక్రమం, సినిమా పత్రిక ఆవిష్కరణ హైదరాబాద్‌లో కదా! ఇక్కణ్ణించి అంతా వస్తారా. అందులోనూ ఆరోజు సెకెండ్ సండే కూడా కాదు. అంచేత యిది సక్సెస్‌ఫుల్‌గా జరుగుతుందా? అనే సందేహాలు అనేకుల్లో అంకురించడం, ఇది నలుగురి నోళ్ళలోనూ నాని, పరిశ్రమలో యీ అవార్డుల ఉత్సవానికి విశేషమైన ప్రాచుర్యం లభించింది.

## సందడి

ఆ రాత్రి 7-30 గంటలకు నెల్లూరులో "ప్రేమాభిషేకం" త్రిశత దినోత్సవ వేడుకలకు హాజరైన డాక్టర్ అక్కినేని, దర్శకులు దాసరి, శత చిత్రనటుడు మురళీమోహన్, నాయకుడుగా రాణిస్తున్న మోహన్‌బాబు, వర్ధమాన నాయిక కవిత, చక్రవర్తి, సుశీల, బాలు, బాలనటుడు మాస్టర్ హరి వీరంతా హైదరాబాదు ఫంక్షన్‌కి రావల్సినవారే! అప్పటికింకా "ప్రేమాభిషేకం" ఫంక్షన్ నుంచి వారెవరూ రాలేదు. ఫ్లైట్ టైమ్ దగ్గరపడుతున్నది. ఆందోళనతో ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాము.

## హడావిడి

ఫంక్షన్‌కి హాజరయిన వారు కూడా ఆందోళనగానే వున్నారు. ఎలాగైనా టైముకి చేరుకోవాలని నెల్లూరునుండి బయలుదేరిన వారికి, మధ్యలో విపరీతమైన వర్షం అడ్డుపడింది. మాట నిలబెట్టుకోనడం కోసరం, సినిమా పత్రికపై వున్న అభిమానంతో, ఆ రాత్రిపూట తారలందరూ కష్టపడి, వేగంగా కార్లలో మద్రాసు వచ్చి, గబగబా స్నానాలు ముగించుకుని నిహృదయథతో ఎవరికివారే ఎయిర్‌పోర్టుకు వచ్చేశారు.

## ఎయిర్‌పోర్టులో

ఉదయం 6 గంటల పదిహేను నిమిషాలు. గాలితో పందెంవేస్తూ వచ్చిఆగిందో కారు. 'హమ్మయ్య' అనిపించింది మాకు. దర్శకరత్న దాసరి నారాయణరావు కారుదిగి, గబగబా లోపలికివచ్చి, ఆప్యాయంగా నవ్వుతూ మమ్మల్ని చూసి, ఆశ్చర్యం! ఆయన ముఖంలో అలసట ఏ మాత్రమూ లేదు, తాజాగా కళకళలాడుతూవున్నారు. ఐదు నిమిషాలు యిట్టే గడిచాయి. చకచకా నడుస్తూ, మిత్రులతో ఛలోక్తులు విసురుతూ ఎవర్‌గ్రీన్





★ హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో తారలకు స్వాగతం

హీరో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావుగారు "హలో" అంటూ వచ్చారు. కన్నుమూసి తెరిచేలోపు జయమాలిని, కవిత, గీత, సూర్యకాంతం, అల్లురామలింగయ్య.

పత్రిక డెప్యూటీ ఎడిటర్ శ్రీ సి. కనకాంబరరాజు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్ శ్రీ శేషగిరిరావు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు అందరిచూపులు ఆకాశం మీదనే వున్నాయి. "వచ్చేశాన్!" అంటూ మీదనుండే పలకరించింది విమానం. పర్‌ఫెక్ట్ లాండింగ్ జరిగింది.

బస్సు చాలా కంఫర్టబుల్‌గా వుంది. మనం తిరిగి మద్రాసుకు వెళ్ళేటప్పుడు ఈ బస్సులోనే వెళ్దాం" అన్నది కవితతో. కవిత సినారె కవితలా కమ్మగా నవ్వి "అలాగే" అని తలాడించింది.

"అరె! అల్లు రామలింగయ్యగారేరి? అసలు ఎక్కడ?" అని అందరూ కంగారు పడుతూండగా "ఇక్కడ ఉంటిని మహాశయా! ఇంచుక బాత్‌రూం పనిబడి. కాస్త

ఏర్పాట్లన్నీ పకడ్బందీగా జరిగిపోతున్నాయి. వివిధరకాల పుష్పాలతో, దండలతో అత్యద్భుతంగా



రమాప్రభ, శరత్‌బాబు, మురళీమోహన్, మాస్టర్ హరి, వంశీకృష్ణ, డాక్టర్ సి. నారాయణరెడ్డి కోటగిరి వెంకటేశ్వర్రావ్, కస్తూరిబాలు, సుశీల, చక్రవర్తి మొదలగువారుప్రత్యక్షం అవడంతో, మాలో ఆందోళన అంతరించి ఆశ్చర్యం పుట్టుకొచ్చింది.

## బేగంపేట ఎయిర్‌పోర్టు

డిసెంబర్ 15 — ఉదయం 7గం. ఆంధ్రభూమి సినిమా

"కారులో వెళ్దామా" అన్నారు పికరాజు దాసరితో.

"వద్దు. అందరితో బస్సులోనే వెళ్తాను" అన్నారు దాసరి. అది ఆయన సింప్లిసిటీకి నిదర్శనం,

వచ్చిన వారందరికీ సేవ చెయ్యడం కోసరం మురిసిపోతూ ఎదురుచూస్తూ నిలబడి వుంది సూపర్ డీలెక్స్ బస్సు. జయమాలిని బస్సులో కూర్చుని "ఈ

వెనకపడితిని" అంటూ బస్సెక్కారు.

కదిలిందిపూలరథం హోటెల్ నాగార్జునా వైపు హారన్ శే గంటను మ్రోగిస్తూ!

## ఆడిటోరియంలో

ఉదయం 8.30 నిమిషాలు. రవీంద్రభారతి ఆడిటోరియంలో

వేదిక పూలరథంలా అలంకరించబడి వుంది. వి.ఐ.పి.లకు, మంత్రివర్యుల కుటుంబాలకు ప్రత్యేకంగా సీట్స్ రిజర్వ్ చేయబడి వున్నాయి. ఆంధ్రభూమి వారపత్రిక ఎడిటర్, డక్కన్ క్రానికల్ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ కందనాతి చెన్నారెడ్డి ఆడి

టోరియంలో ఎటుచూసినాఆయనే కనబడుతూ అవార్డుల మెమెంటోలను అరేంజ్ చెయ్యడందగ్గర నుండి బేనర్స్ కడుతున్న వాళ్ళ వరకు దగ్గర వుండి పర్యవేక్షణ చెయ్యసాగారు.

## కలర్‌ఫుల్

ఎటుచూసినా పట్టుచీరల రెపరెపలు. పరికిణీల పలకరింపులు.



★ ఎయిర్‌పోర్టునుండి హోటల్ నాగార్జునకు డీలక్సు బస్సులో

16వ పేజీ చూడండి

# సినీ మా డైరీ



సుమలత
73, లజ్ అవెన్యూ
మద్రాస్—600004
ఫోన్ : 73880
పుట్టినతేదీ : ఆగస్టు 27



లక్ష్మి
7, టెంపుల్ అవెన్యూ
శ్రీనగర్ కాలనీ
మద్రాస్-600 015
ఫోన్ : 411161
పుట్టినతేదీ : డిసెంబరు 13



ప్రభ
29, భారతిదాసన్ రోడ్
మద్రాస్—600018
ఫోన్ : 44208
పుట్టినతేదీ : అక్టోబరు 20



రాజ్యలక్ష్మి [శంకరాభరణం]
5, ఫస్ట్ స్ట్రీట్, కార్పొరేషన్ కాలనీ
రంగరాజపురం
మద్రాస్—600024
ఫోన్ : 426542
పుట్టినతేదీ : డిసెంబరు 18



మురళీమోహన్
11, విజయరాఘవ రోడ్
మద్రాస్—600017
ఫోన్ : 446633
పుట్టినతేదీ : జూన్ 24



చిరంజీవి
46, గిరిరోడ్
మద్రాస్—600017
ఫోన్ : 443751
పుట్టినతేదీ : ఆగస్టు 22



రంగనాథ్
15ఏ, న్యూ బ్రాస్ రోడ్
ఆరవవీధి
డా॥ సుబ్బరాయనగర్
మద్రాస్—600026
ఫోన్ : 425080
పుట్టినతేదీ : జూలై 17



మాధవి
7, మహాలింగపురం మెయిన్ రోడ్
మద్రాస్—600034
ఫోన్ : 425782
పుట్టినతేదీ : ఆగస్టు 12



మోహన్ బాబు
12, భగీరథమ్మా స్ట్రీట్
మద్రాస్—600017
ఫోన్ : 441441
పుట్టినతేదీ : మార్చి 19




సుజాత
17, హిందీప్రచారసభ స్ట్రీట్
మద్రాస్—600 17
ఫోన్ : 47355
పుట్టినతేదీ : డిసెంబరు 10

పై వారం
మరికొందరు

## లక్కీ నంబర్

### అదృష్టం అంటే అయిదే



దర్శకుడు కె. రాఘవేంద్రరావు లక్కీ నెంబర్ 5. ఆయన పుట్టిన నాటినుంచే ఆయన లక్ ప్రారంభం అయింది. ఆయన పుట్టింది మే 23న. దర్శకుడయింది పాత ఇంటి (14 శారదాంబాళ్ వీధి)లో ఉండగానే. కొత్తగా కట్టుకున్న ఇంటి నెంబరు కూడా పద్నాలుగే. (లైన్ ఫుడ్ లేన్, మహాలింగపురం). కారు నెంబరు 9545 (అంటే 5). ఫోన్ నెంబరు పాత యింటిది 446252. (5). కొత్త యింటి ఫోన్ నెంబర్ 426155 (5).

బహుశా ఆయన సక్సెస్‌లు కూడా 5నే అయి వుంటాయి. పుట్టినరోజునుంచీ ఆయనపై 5 సంఖ్య ప్రభావం బాగా పని చేస్తోందన్నమాట. అలా కలిసొచ్చే నెంబర్లను చూసుకుని మీరూ ట్రై చెయ్యండి. విష్ యూ బెస్టాఫ్ లక్.

✽ ✽ ✽



తాతినేని రాజేశ్వరి 'భలే కాపురం'

# రివిజన్ కమిటీ

ఒక సెన్సార్ బోర్డు మెంబర్ అధ్యక్షతలో తొమ్మిది మంది సలహా సంఘ సభ్యులు [అడ్వైజరీ పేనల్ మెంబర్స్] కలిసి, ఆచిత్రాన్ని మళ్ళీచూసి, యింతకు ముందు సెన్సార్ సభ్యులుయిచ్చిన నిర్ణయాన్ని ఆమోదించవచ్చును. లేక కొన్ని మార్పులు చేయవచ్చును.

బడిన స్థలంలో వేరే కొత్త సన్నివేశాలెన్ని అతికించబడినవో వగైరా వివరాలన్నీ సెన్సార్ ఆఫీసుకు యివ్వాలి.

ప్రాంతీయ అధికారి సర్టిఫికేట్ ను యిస్తాడు.

## సర్టిఫికేట్ ను నిరాకరిస్తే

చిత్రం ఒకవేళ సెన్సార్ నిబంధనలకు భిన్నంగావుందంటే ఎగ్జామినింగ్ కమిటీ సర్టిఫికెట్ ను ఆమోదించక ఆ విషయం

## సెన్సార్ చెయ్యని రోజు ?

సెన్సార్ సభ్యులు ఒక రోజుకు మూడు లేక నాలుగు చిత్రాల్ని సెన్సార్ చేస్తారు. సెన్సార్ చెయ్యని రోజంటూ సాధారణంగా వుండదు. అంటే చిత్ర నిర్మాణ సంఖ్య ఎంతగా పెరిగిందో మనం ఊహించుకొనవచ్చు. మద్రాసులో సెన్సార్ సభ్యులు ముప్ఫయి ఐదు మందికి పైగా వున్నారు. కాబట్టి ఒకొక్క సభ్యునికి వారానికి రెండు మూడు సినిమాలు సెన్సార్ చేసే అవకాశం వస్తుంది.

# సెన్సార్ కబుర్లు

అప్పటికీ 'రివిజన్ కమిటీ' తీర్పు నిర్మాతకు నచ్చకపోతే, ఆ కమిటీతో మీటింగ్ ఏర్పాటు చేసుకుని, ఈ విషయమై పరిష్కరించ వచ్చును. ఆ మీటింగ్ తోనూ నిర్మాత సంతృప్తి చెందక పోతే అఖరుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొనవచ్చును. సాధారణంగా 'రివిజన్ కమిటీ' మరీ బిగుసుకుపోకుండా నిర్మాతకు అనుకూలంగానే వ్యవహరిస్తుంది.

## 'ఎ' కి అంగీకారం కావాలి

చిత్రానికి 'యు' సర్టిఫికేట్ వస్తే నిర్మాత ఎటువంటి అంగీకారపత్రం యివ్వాల్సిన అవసరం లేదు. కానీ, 'ఎ' సర్టిఫికేట్ వస్తే తప్పనిసరిగా అంగీకార పత్రాన్ని [యాక్సెప్టెన్స్ లెటర్] సెన్సార్ ఆఫీసుకు యివ్వాలి.


ఆ తర్వాత కట్ చేయబడ్డ ఫిలిం, దానిపొడవు వివరాలు, సాంగ్ నెగటివ్, సాంగ్ పాజిటివ్, పిక్చర్ నెగటివ్, పిక్చర్ పాజిటివ్, ఏయే రీల్ నుండి ఎంత కట్ చేయబడిందో వాటివివరాలు.

తర్వాత మొత్తం చిత్రం పొడవు తగ్గకుండా తొలగించ

వాటిని సెన్సార్ సభ్యుడు మళ్ళీ పరిశీలిస్తాడు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత సభ్యుల నిర్ణయం ప్రకారం

రీజనల్ ఆఫీసర్ లేని పక్షంలో 'అడిషనల్ రీజనల్ ఆఫీసర్' కు సర్టిఫికేట్ పై సంతకం చేసేహక్కు వున్నది.

## కత్తెర బొమ్మలు



❋ కాబరే డాన్సర్ వక్షోజాల మీదికి కెమెరా జూమ్ చెయ్యడం ఇటువంటి షాట్ తొలగింపబడుతుంది.

ప్రాంతీయ అధికారికి తెలియజేస్తారు.

వెంటనే ప్రాంతీయ అధికారి ఆ విషయాన్ని ఛైర్మన్ కి తెలియచేస్తాడు. ఎందుకంటే సర్టిఫికేట్ ని నిరాకరించిన పక్షంలో, ఆ విషయంపై ఎటువంటి నిర్ణయాన్ని తీసుకునే హక్కు ప్రాంతీయ అధికారికి లేదు.

కాబట్టి ఛైర్మన్ ఒక రివిజన్ కమిటీ'ని ఏర్పాటుచేసి, చిత్రాన్ని పరిశీలించవలసిందిగా కోరుతాడు. రివిజన్ కమిటి కొన్ని మార్పులు సూచించి, సర్టిఫికేట్ ను యివ్వవచ్చు. సాధారణంగా రివిజన్ కమిటీ సభ్యుల మెజారిటీ నిర్ణయాన్ని ఛైర్మన్ ఆమోదిస్తాడు.

## జైలుశిక్ష....!

నకిలీ సర్టిఫికేట్స్ ను సృష్టించినా, సర్టిఫికేట్ లేకుండా చిత్రాన్ని ప్రదర్శించినా, ప్రదర్శకులకు మూడు నెలలు కారాగారవాసశిక్ష, లేక వెయ్యిరూపాయలు జరీమానా లేక కారాగారవాసం మరియు జరీనామా ప్రాప్తిస్తుంది.

సర్టిఫికేట్ ఎన్ని రోజుల్లో వస్తుంది?

ఇది పూర్తిగా నిర్మాత సహకారంతో ఆధారపడి వుంటుంది. అప్లికేషన్ సరిగ్గా పూర్తిచేయడం, పిక్చర్‌లో కట్ చెయ్యబడ సన్నివేశాల్ని సెన్సార్ ఆఫీసుకు ఆలస్యం చెయ్యకుండా అందించగలిగితే. వెంటనే సర్టిఫికేట్ వస్తుంది.




ఇలా సెన్సార్ బోర్డు రోజుకు సరాసరి మూడుచిత్రాల్ని సెన్సార్ చేసి సర్టిఫికేట్‌నిస్తుంది. సెన్సార్ బోర్డు నిర్మాతకు సహాయం చెయ్యాలన్న దృక్పథంలో వుంటుందేతప్ప, ఆలస్యంగా సర్టిఫికేట్ యిద్దామన్న ధోరణిలో మాత్రం వుండదు.

అంటూ వివరించాను వ్యాపారస్తునికి ఎక్కాలు ఒప్పచెప్పే ధోరణిలో. అంతావిన్న వ్యాపారస్తుడు "అయితే ఫర్వాలేదు. కళాత్మకమైన సిన్మా ఓటి తీస్తాను చూడు" అని లేచి క్షణాల్లో బయలుదేరాడు.

'ఆల్ ద బెస్టు' అన్నట్టు చూస్తుండిపోయాను.

★ ★ ★ ★

మార్పు నా తిర్పు అన్నాడో కవి. కాలానుగుణంగా మారకపోతే మనుగడ సాగదుట! మన దేశంలో చట్టాల మార్పు కొత్త కాదు గా! అన్నింటిలోనూ మార్పులు వస్తున్నాయి. ఫిలిమ్ సెన్సార్‌లోకూడా ఈ విధమైన మార్పులు రాబోతున్నాయి.

ప్రస్తుతం వ్యవహరించ బడుతున్న "సెంట్రల్‌బోర్డు ఆఫ్ ఫిలిం సెన్సార్" పేరు త్వరలో "సెంట్రల్‌బోర్డు ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్" గా మారబోతుంది.

సెన్సార్ ఆఫీసులో బోర్డు మెంబర్స్ తొమ్మిది మంది వున్నారు. భవిష్యత్తులో సభ్యుల సంఖ్య 12 నుండి 25 వరకూ పెంచే నిర్ణయం వున్నది.

మనదేశంలో మూడు రీజనల్ ఆఫీసులు (ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. అవి మద్రాస్ కలకత్తా, బొంబాయి. త్వరలో మరో నూతన ప్రాంతీయ కార్యాలయాన్ని బెంగళూరులో ప్రారంభించనున్నారు. అయితే బెంగళూరులో చలనచిత్రాలకు కావలసిన సదుపాయాలన్నీ సమకూరే వరకు బెంగళూరు ఆఫీసు మద్రాసులోనే పని చేస్తూ వుంటుంది.

ఇప్పుడు అమలులోవున్న 'యు' మరియు 'ఏ' సర్టిఫికేట్స్ కాకుండా త్వరలో "యు ఏ" **(UA)** అనే కొత్త సర్టిఫికేట్‌ని ప్రవేశ పెట్టనున్నారు. విదేశాల్లో ఈ 'యు ఏ' సర్టిఫికేట్‌ని 'పి. జి' (పేరంటల్ గైడెన్స్) సర్టిఫికేట్ అని వ్యవహరిస్తారు. 'యు ఏ' సర్టిఫికేట్ చిత్రాన్ని పిల్లలు చూడరాదన్న అంక్షలు వుండవు. కానీ ఆ చిత్రాన్ని పిల్లలు తమతమ తల్లిదండ్రులతో చూడవచ్చు. అంటే పెద్దలకు యిదో హెచ్చరికవంటిది. "మీ పిల్లలకు ఈ సిన్మా చూపించాలనుకుంటే మాకేం అభ్యంతరం లేదు. ఆ నిర్ణయం ఏదో మీరే తీసుకోండి" అన్న భావంగల సర్టిఫికేట్.

ప్రభుత్వం త్వరలో ఒక "అప్పిలేట్ ట్రిబ్యునల్"ని పూర్తిగా చలనచిత్ర వ్యవహారాల్ని గమనించడానికై ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నది.

ప్రస్తుతం అమలులో వున్న ఫిలిమ్ సెన్సారింగ్ ఫీజు; ఫీచర్ ఫిలిమ్‌కి వెయ్యి అడుగులకు నలభై అయిదు రూపాయలు. ఈ ఫీజురేటు మరింతగాపెరిగే అవకాశం వుంది.

ది సినిమాటోగ్రాఫ్ ఆక్టు 1952 చట్టాన్ని అతిక్రమిస్తే, మూడునెలల జైలు శిక్ష, లేక వెయ్యిరూపాయలు జరీమానా లేక జైలుశిక్ష మరియు జరీమానా విధించడం యింతవరకు అమలులో వున్న చట్టం.

—నారాయణరావ్

✻ ✻ ✻

వచ్చేవారం మరికొన్ని కబుర్లు

## 'ఏ' అంటే ఏమిటి?


సిన్మాహాల్లో ప్రకటనల ప్రదర్శన పూర్తికాగానే, అసలు సిన్మా చూపి చబోతున్నామని ముందస్తుగా సెన్సార్ సర్టిఫికేట్‌ని చూపించారు. పదహారు రీళ్ళున్న "ఏ" సర్టిఫికేట్ అది.

హఠాత్తుగా ప్రక్కనున్న పరంధామయ్యకు "సెన్సార్ సర్టిఫికేట్‌కు వెనకవైపు ఏముంటుందో"నన్న సందేహం పుట్టుకొచ్చి, అతని ప్రక్కనున్న పద్మనాభం చెవిలో జోరీగలాగ జొరబడ్డాడు.

"ఏ" సినిమాలోవున్న 'మజా'ను చూద్దం కోసరం ఉవ్విళ్ళూరుతున్న పద్మనాభం, ఈ గొడవ ఎంత తొందరగా ముగించుకుంటే అంత మంచిదని యెంచి యిలా వివరించాడు.

"మహాశయా! సినిమా సెన్సార్ అయ్యేటప్పుడు అందులో అభ్యంతరకరమైన దృశ్యాలు ఉంటేవాటిని సెన్సార్‌వాళ్ళు 'కట్' చేస్తారుగదా! ఏ సన్నివేశంలో ఎంత "కట్" చేశారో! కట్ చేసిన ఫిలిం పొడవెంతో అలా ఎన్ని షాట్స్ 'కట్' చేశారో, కట్ చేసిన స్థానంలో ఫిలింపొడవు తగ్గకుండా క్రొత్త సన్నివేశాలెన్ని అతికించారో వగైరా వివరాలన్నీ, నిర్మాత సంతకంతోపాటు సర్టిఫికేట్‌కు వెనకవైపు రాసి ఉంటాయి. అంతే!" ఇక సందేహాలడక్క, యిచ్చిన డబ్బుల్ని సద్వినియోగం చెయ్యడానికై, శుభ్రంగా సిన్మాని చూడు!" అన్నాడు పద్మనాభం సిన్మాని చిన్మయరూపంతో చూస్తూ.




సినిమా వ్యాపారమే...
కళ కూడా!

తెరమీద నటించి దేవుడిగా ప్రేక్షకుల్లో చలామణీ కాలేరు.

దైవత్వం ఉట్టిపడే ఆ రూపంవెనుక ఏదో అద్భుతమైన శక్తి దాక్కున్నట్టనిపిస్తుంది.

అటువంటి విగ్రహం, ఆ గాంభీర్యం, ఆ నిశ్చలత్వం మూర్తీభవించిన మూర్తి నందమూరి.

ఎన్నో పురాణపాత్రలకు జీవం పోసిన ప్రభావం ఆయన ప్రతి కదలికలోను, ప్రతి పలుకులోను కనిపిస్తూనే వుంటుంది.

"నా రూపాన్నే భగవత్ స్వరూపంగా ఎంతోమంది అభిమానులు కొలుస్తున్నారు. ఎన్నో దేవతాపాత్రలను అభినయించడం వల్ల కానివ్వండి, ఆయా పాత్రల మాటలను పలకడం, ఆ అనుభూతిని పాత్రద్వారా పొందడం వల్ల బయట వ్యక్తిగతంగా కూడా ఆ పాత్రల ప్రభావానికి లోనవడం సహజం".

అటువంటి దైవత్వం ఉట్టిపడే పురాణ పాత్రల్లో జీవించడం దగ్గరనుండి ఇటు చిలిపిగా, చలాకీగా పడుచు హీరోయిన్‌ల సరసన చిందులేసే పాత్రలవరకూ ఇంతటి వైవిధ్యాన్ని ప్రదర్శించే నటుడు నటరత్న ఒక్కరే!

అటు క్లాస్‌కి మహానటుడుగా, ఇటు మాస్‌కి అభిమాన నటుడుగా అందరి ఆదరణకూ నోచుకున్న నటుడు ప్రపంచంలో మరొకరు కనిపించరు.

ఈ కీర్తి వెనుక ఎంతో శ్రమ ఎంతో క్రమశిక్షణ ఆయన జీవితంలో కనిపిస్తాయి.

కొన్ని పాత్రలకి రామారావుతప్ప మరొకరు పనికిరారు. ఆ పాత్రలను సజీవంగా ఈ లోకంలో ప్రజలకు కళ్ళకు కట్టినట్టు చూపించి అటు ప్రేక్షకులను తరింపజేసి ఇటు పరిశ్రమను ఎంతో ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళిన రామారావు కీర్తి చిరస్థాయిగా వుండిపోతుంది.

## కొత్త సంవత్సరం నిర్ణయం

కొత్త సంవత్సరంలో తమ నిర్ణయం గురించి తెలియజేస్తూ యన్.టి.ఆర్

"పరిశ్రమ పరువు నిలపాలని, నిర్మాతకు ఒక వ్యాపారాత్మకమైన కళగా అందిన ఈ పండుగ అటు అభిమానులకు విందుచేస్తూ మా నిర్మాతలకు సంచి బరువు కావాలని అభిమానులు నా పట్ల చూపుతున్న ఆదరాభిమానాలకు వారు నా నుండి కోరుతున్న కళాత్మకమైన కృషికి అంకితమయ్యే శక్తి నాకు కలగాలని, నన్ను గౌరవిస్తున్న నా సహ నటీనటులు, నాతో శ్రమిస్తున్న సాంకేతిక నిపుణులు, పరిశ్రమ విలువ పెంచుతున్న పత్రికల వారు, అభిమానిస్తున్న అశేషాంధ్ర కళాభిమానులు అభివృద్ధికి దోహదం చేస్తున్న పంపిణీదారులు ప్రదర్శకులు పవిత్రమైన కృషితో ఈ కళామతల్లి పెంపుకు పాటు పడగలరని నేను ఆకాంక్షిస్తూ ఈ నూతన సంవత్సరం అందరికీ ఆనందదాయకం కావాలని మనసారా కోరుకుంటున్నాను" అన్నారు.

యన్.టి.ఆర్. నటించడానికి అంగీకరించిన కొత్త చిత్రాలలో

"వయ్యారి భామలు–వగలమారి భర్తలు" కట్టా సుబ్బారావు దర్శకత్వంలో జనవరి 21 నుంచి ప్రారంభం అవుతుంది.

స్వీయ దర్శకత్వంలో రూపొందే 'చండశాసనుడు' 'పుణ్య దంపతులు' మార్చిలో ప్రారంభమై జూన్ నాటికి పూర్తి అవుతాయి.

దాసరి నారాయణరావు దర్శకత్వంలో చిన్ని కృష్ణా మూవీస్ వారి వర్ణచిత్రం, కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో దేవీ ఫిలిం ప్రొడక్షన్స్‌వారి వర్ణచిత్రం జూలైలో ఆరంభమవు

మనిషికి ప్రాణప్రతిష్ఠ చేస్తాడు భగవంతుడు. తనను సృష్టించిన దేవుడంటే మానవుడికి ఒకవిధమయిన భక్తి, భయం. మరి అటువంటి భగవంతుడికే ప్రాణం పోసి, ఆ రూపాన్నే ప్రజలు భగవంతుడుగా భావించేట్టు చేయడం కేవలం నటన కాదు.



తాయి. దాసరి దర్శకత్వంలో రూపొందుతున్న 'బొబ్బిలిపులి', కె. రాఘవేంద్రరావు దర్శకత్వం నెరపుతున్న విజయలక్ష్మి ఆర్ట్‌పిక్చర్స్ వారి చిత్రం జనవరి, ఫిబ్రవరి నాటికి పూర్తి అవుతాయి.

—మోహన్‌కుమార్

* * *

టెలీస్ షర్టుల పులకరింపులు.

"జయమాలిని చీరలో వస్తుందా? గౌనులో వస్తుందా?" ఒక ముద్దమందారం మరో గులాబీని అడిగింది.

"ఆంధ్రభూమి సినిమాపత్రిక" పేరున్న అందమైన బాడ్జెస్‌ని ధరించి వలంటీర్స్ జనాన్ని సీట్లో వెళ్ళి కూర్చోమంటున్నారు. తారల్ని దగ్గరగా చూడాలన్న కుతూహలంతో చాలామంది కారిడార్‌లోనే తచ్చాడుతూ ముచ్చటించుకుంటున్నారు.

అతిథుల ఆగమనంకొరకు

అంటూ అందరినీ లోనికిపంపించినా మళ్ళీ ఏదో సాకుతో బయటకువచ్చి 'తారలు వచ్చారా?'

అధ్యక్షుడు శ్రీ సమరసింహారెడ్డి తమతమ కార్లలో కరెక్టు టైమ్‌కు

ముఖ్యఅతిథిగా శ్రీ అంజయ్య, సభాధ్యక్షులుగా శ్రీ ప్రభాకరరెడ్డి, 'హంస' అవార్డులను బహూకరించడానికి శ్రీ చంద్రబాబు నాయుడు, గౌరవ అతిథిగా శ్రీ అక్కినేని నాగేశ్వరరావ్, పార్లమెంట్ సభ్యులు, డక్కన్ క్రానికల్ సంస్థ అధినేత శ్రీ చంద్రశేఖరరెడ్డి, డక్కన్ క్రానికల్

"కాస్సేపట్లో వచ్చేస్తారు, ఐదునిముషాలు ఓపిక పట్టండి!"

మొదట మల్లిక్ అండ్ పార్టీ సితార్ సభను ఆనందలోకంలో విహరింప జేసింది.

ఆ తర్వాత డక్కన్ క్రానికల్ గ్రూప్ అడ్వర్టయిజ్‌మెంట్ మానేజర్ శ్రీ పి. శేషగిరిరావు ప్రార్థనతో అసలు కార్యక్రమం



అరగంటనుండి కారిడార్‌లో నిలబడి ఎదురుచూస్తున్నారు పార్లమెంట్ సభ్యులు, డక్కన్ క్రానికల్ సంస్థఅధినేత, సినిమా పత్రిక ఎడిటర్ శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి.

యాభై జతల బూట్స్ శబ్దాలతో పోలీసు సిబ్బంది అటూ ఇటూ కంగారుగా తిరుగుతూ బయట నిలబడివున్న జనాన్ని "లోపలికివెళ్ళి కూర్చోండి ప్లీజ్"

అంటూ అడగడం మొదలు పెట్టారు.

## పిన్‌డ్రాప్

"తప్పుకోండి - తప్పుకోండి" అన్న అరుపు వినబడింది. పిన్‌డ్రాప్ సైలెన్స్! ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య, ఆర్థికమంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి సినిమాటోగ్రఫీమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు, ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర అభివృద్ధిసంస్థ

వచ్చారు. ఫోటోగ్రాఫర్ల పోటీ ఆరంభం అయింది.

ముఖ్యమంత్రి అంత ఖచ్చితంగా ఫంక్షన్‌కు వస్తారని ఎవరూ వూహించలేదు.

ఇంతకీ తారలు ఏరి? ఏమో! అసలువాళ్ళు హైదరాబాదుకు వచ్చారా! రకరకాల ప్రశ్నలు తలెత్తాయి ప్రేక్షకుల్లో.

మంత్రివర్యులరాకతో వెంటనే సభ ప్రారంభం అయింది.

ఆంధ్రభూమి సినిమా పత్రిక డెప్యూటి ఎడిటర్ శ్రీ సి. కనకాంబరరాజు ఆహ్వానంతో.

సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ కందనాతి చెన్నారెడ్డి, ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర అభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ సమరసింహారెడ్డి, కల్చరల్ డైరక్టర్ శ్రీ జె. వి. సోమయాజులు, వేదికను అలంకరించారు.

## ఏక్టర్స్ ఏరీ?

"వియ్ వాంట్ యాక్టర్స్!" బాల్కనీనుండి ప్రేక్షకుల కేకలు

ఆరంభమయింది.

ఆంధ్రభూమి చరిత్రలో ఈరోజు ఎంతో శుభదినం. ఆంధ్రభూమి చరిత్రలోనేకాదు. సినీ జర్నలిజం చరిత్రలోనే యిది అపురూపము అపూర్వమైన రోజు అంటూ

"కార్తి మాసాలంక్రితం దీపం వెలిగించి దర్శకరత్న శ్రీ దాసరి నారాయణరావు మా మద్రాసు





★ బందోబస్తు ఏర్పాట్లను పోలీసు అధికారులతో చర్చిస్తున్న శ్రీ టి. చంద్రశేఖర రెడ్డి ★ సమయ

ఆఫీసును ప్రారంభించాం. ఆ వెలుగులో పత్రికల పేజీలనిండా వెలుతురు నింపుకొని, యిప్పుడు 'సినిమా పత్రికను' వెలువరిం చాము. ఈ వెలుతురు పాఠక లోకంలోనూ, పరిశ్రమలోనూ వెన్నెల విరజిమ్మడానికి ఏమాత్రం దోహదం చేసినా మా లక్ష్యం నెరవేరినట్టే!" అంటూ సినిమా పత్రిక డెప్యూటి ఎడిటర్ శ్రీ సి. కనకాంబరరాజు తమ సంస్థ లక్ష్యాన్ని వివరించారు తన ప్రసంగంలో.





## ఆ రాత్రంతా నాకు నిద్ర పట్టలేదు -రాజ్యలక్ష్మి

మా అమ్మగారు సంభారంజని. నన్ను చిన్నపుడు నుండి ఒక నటిగా చెయ్యాలని ఆశించేది.

మా అమ్మకు నాటకాలలో మంచి అనుభవం వున్నది. నేనూ ఓ మూణ్ణెళ్ళు నాటకాలలో నటిం చాను. కానీ, నన్ను సినిమా నటిగా చూడాలన్న బలీయమైన కోరికతో మా అమ్మ నన్ను మద్రాసుకు తీసుకువచ్చింది.

ఆరంభంలో సినిమాపిచ్చోళ్ళు' చిత్రంలో నన్ను సెకండ్ హీరో యిన్‌గా బుక్‌చేస్తామన్నారు, మా అమ్మ ఒప్పుకోలేదు.

ఒకరోజు విశ్వనాథ్ గారిని కలిసాము. నన్ను నటించి చూప మన్నారు. అంతకు మునుపు నేను నటించిన నాటకంలో ఒక సీన్‌ని నటించి చూపాను.

ఆ రాత్రికి యింటికి వెళ్ళి ఎంత ప్రయత్నించినా నిద్రపట్ట లేదు. విశ్వనాథ్‌గారంత గొప్ప దర్శకులు నన్ను బుక్ చేసు కుంటారా? అసలాయనకు నా నటన నచ్చుతుందా? ఏమంటారో? ఏమో? వగైరా ప్రశ్నలతో కలత నిద్రపోయాను.

ఆ మర్నాడు విశ్వనాథ్‌గారు



నన్ను శంకరాభరణం చిత్రంలో బుక్ చేసారు. నా ఆనందానికి అవధులులేవు. నటనలో నాకు గురువైన విశ్వనాథ్ గారికి నేనె ప్పుడూ ఋణపడివుంటాను. ఆ తర్వాత అలా అలా నటిస్తూ తార నయిపోయాను.

శించారు తారలు తళుకుబెళుకు కాంతులీనుతూ.

"అదిగో జయమాలినీ!"



### సత్సంకల్పం

పిదప శ్రీ కందనాతి చెన్నారెడ్డి స్వాగతం చెబుతూ, "చలన చిత్రాలు చూడడం అనేది ప్రజల నిత్యజీవితంలో ఒక అంశమైనది. ఫలితంగా చలనచిత్ర పరిశ్రమ ఎంతోపురోగమించడం అందరూ గమనిస్తూ వున్నారు. కనుక కొత్త పోకడలతో ఒక సినిమా పత్రికను ప్రచురించాలనే సంకల్పం కల్గింది, అందరి సహకారంవల్ల ఆ సంకల్పం నేటికి నెరవేరింది" అని అన్నారు.

### తారలు-తారలు


సరిగ్గా అప్పుడే లోనికి ప్రవే

ఉత్సాహం పట్టలేక అరిచాడొక రసికుడు. చిరునవ్వులు చిందిస్తూ తారలందరూ వేదికను అలంక రించారు. చప్పట్లు, ఈలలతో మార్మోగిపోయింది రవీంద్ర భారతి ఆడిటోరియం! అంతవరకూ వేదికపై యితర తారలులేక బిక్కు బిక్కుమంటూ కూర్చుని వున్న విజయచందర్, సోమయాజులు గారి ముఖాల్లో ఉత్సాహం ఉరకలు




...నికి విచ్చేసిన రాష్ట్రముఖ్యమంత్రి ★ సభావేదిక ★ శ్రీ పి. శేషగిరిరావు ప్రార్థన.

వేసింది. అంతమంది తారలతో వేదిక వైభోగం చూడాలేగాని, చెప్పలేం ? "ఆంధ్రభూమి సినిమా పత్రిక" తొలి సంచికను ఆవిష్క-



ఎగతాళి చేసారు.

ఆ కామెంట్స్ స్పష్టంగా


వెతుక్కోవలసిన పనిలేదు. చురక కి ప్రతి చురకలు అంటించగల మేటి. అందుకే ప్రేక్షకులందరూ నిశ్శబ్దంగా, ఆయన మాటల్ని విన డానికి సిద్ధంగా వున్నారు.

# హంస అవార్డులు

అయిలా అనంతాచారి

అవార్డ్స్ ఫంక్షన్ అన్నప్పుడు బహూకరించే మొమెంటోల ముఖ్యపాత్ర ధరిస్తూ వుంటాయి. అంతటి ముఖ్యపాత్ర ధరించే మొమెంటోల తయారు చేసినవారి గురించి ఎవరూ పట్టించుకోరు.

ఆంధ్రభూమి సినిమా అవార్డుల ఫంక్షన్ లో ప్రేక్షకులనుంచి పరిశ్రమలోనివారినుంచి ఎక్కువగా ప్రశంసలందుకున్న 'హంస అవార్డుల' గురించి చెప్పకపోతే అది లోపమే అవుతుంది.



అవార్డుల ఫంక్షన్‌లు చాలా జరుగుతాయి. చాలా రకాల అవార్డులు ఇస్తూ వుంటారు. ఆంధ్రభూమి హంస అవార్డుల వంటి అవార్డులు ఇంతవరకూ ఎవరూ ఇవ్వలేదని ప్రశంస!

ఈ అవార్డును డిజైన్ చేసింది అయిలా అనంతాచారి. తయారు చేసింది విశ్వకర్మ క్రాఫ్ అండ్ సిల్వర్ ఇండస్ట్రీస్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, పెంబర్తివారు.

రించడానికి దాసరి సిద్ధంఅయ్యారు. పత్రికను ఆవిష్కరించ బోతుండగా, ప్రేక్షకుల్లో కూర్చున్న ఒక 'జులుబు మనిషి' 'హాచ్' అని తుమ్మాడు. మరో భక్తుడు "గోవిందా!" అంటూ

నిన్నారు దర్శకరత్న. మరింత తియ్యగా నవ్వారు. "జవాబు చెబుతాను. విని తరించు" అన్నట్లు చూసారు.

తొలి సంచిక ఆవిష్కరణ జరిగింది. వలంటీర్స్ పంచుతున్న సినిమా పత్రికను ప్రేక్షకులు ఆతృతతో అందుకొని, ఏకబిగిని చదివేయడం మొదలుపెట్టారు.


శ్రీ చంద్రశేఖరరెడ్డి డక్కన్ క్రానికల్ సంస్థ ఎలా అభివృద్ధి అయిందో తమ ప్రసంగంలో తెలిపారు. పిదప అంజయ్యగారు శ్రీ చంద్రబాబునాయుడు పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు.

## టిట్ ఫర్ టాట్

ప్రేక్షకులందరూ దాసరి నారాయణరావు ప్రసంగంకోసం ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. గంభీరంగా మైకుముందు నిలబడ్డారు దాసరి. నిండుకుండ ఆయన. ఏది జరిగినా, తట్టుకునే ఆత్మ స్థయిర్యంగల వ్యక్తి. గొప్ప సంభాషణల రచయిత. మాటలు

"తొలి సంచికను ఆవిష్కరి స్తున్న శుభ సందర్భంలో చక్కగా ఉన్మాన పెద్దలకి నా కృతజ్ఞత" అంటూ ఆయన ఉపన్యాసం ఆరంభించేసరికి సభ చప్పట్లతో మార్మోగిపోయింది.

"ఏది చేయాలన్నా మన






 ★ సభకు స్వాగతం పలుకుతున్న శ్రీ కందనాతి చెన్నారెడ్డి

★ సినిమా ప

తెలుగువాళ్ళే చెయ్యాలి. తెలుగు వాళ్ళకు మంచి జరగకూడదని కోరుకున్న సమర్థులు కూడా మన తెలుగువాళ్ళే! మన తెలుగు దేశంలో ఒక కొత్త పత్రిక వస్తుందంటే 'హాచ్' అని తుమ్మ గలిగినవాళ్ళూ మన తెలుగువాళ్ళే!



ఏదైనా కొత్తదివస్తుంటే గర్వంగా చెప్పుకోవాలిగాని అపశకునం పలకడానికి ప్రయత్నించారు పాపం! కానీ, తుమ్మితే చిరంజీవి అంటారు. అంటే కలకాలం, చాలాకాలం ఈ పత్రిక వుండాలని దాని ఆశీర్వచనం. తెలియదేమో పాపం పిచ్చివాళ్ళు! "గోవిందా!" అనికూడా ఎక్కడో ఎవరో అన్నారు. గోవిందా అన్న నామం ఎంతో పవిత్రమైనది. తిరుపతికి వెళితే దాని మహాత్యం తెలుస్తుంది. అంటే ఈ పత్రికకు అంతటి పవిత్రతను ఆపాదించిన మిత్రులందరికీ నా కృతజ్ఞతాభిషేకం".

తప్పుచేసినవాళ్ళు సిగ్గుతో తల వంచుకునేట్టు చేశారు.

తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఫిలిం మేగజైన్ అంటే పరిశ్రమకు ప్రేక్షకులకు మధ్య ఒక బ్రిడ్జిలాంటిది అన్నారు మంచిని మంచిగాను, చెడును చెడుగాను రాయగలిగితే అదే అసలైన జర్నలిజం. ఈరోజు కొత్తగా ఆరంభం అయిన సినిమా పత్రిక ఇటు రాష్ట్రానికి ముఖ్యమయిన నాయకులు, సినిమా పరిశ్రమకు చెందినపెద్దలు, ఇందరి సమక్షంలో ఒక పత్రిక బయటికి వచ్చిందంటే ఈ పత్రిక ఇటు ప్రజల్లోనూ, ఇళ్లలో తల్లీ తండ్రీ, అక్కాచెల్లెలు, అందరూ కలిసి చదువుకోడానికి వీలుగా వుండాలని, కువిమర్శలకు స్థానం లేకుండా సరైన విమర్శలతో ఈ పత్రిక వర్ధిల్లాలని కోరుకుంటున్నానని శ్రీ దాసరి నారాయణరావుగారు తమ ప్రసంగం ముగించారు.

"దటీజ్ దాసరి. దెబ్బకి దెబ్బ కొట్టగలిగే గురి. హాట్సాఫ్" బాల్కనీలో పొగడ్తలు హోరెత్తాయి. హేళన చేద్దామనుకున్న మహనీయులు పాపం అవహేళన పాలయారు.

## ఆశ

ప్రముఖ కవి డాక్టర్ సి. నారాయణరెడ్డి "తెలుగు పరిశ్రమ మద్రాసు నుండి హైదరాబాదుకు తరలించాలని ప్రతి ముఖ్యమంత్రి హయాంలో అంటూనే వున్నారు. కానీ ఇంతవరకు జరిగిందేమిటంటే, ఇలాంటి సమావేశాల లోను, కళదినోత్సవం వేడుకలు జరిగినప్పుడు తెలుగు సినీ పరిశ్రమ మద్రాసు నుండి హైదరాబాదుకు తరలివస్తుంది. సమావేశం అవగానే తిరిగి వెళ్ళిపోతుంది. ముఖ్యమంత్రి అంజయ్యగారి ఆధ్వర్యంలో ఈ పట్టాలు తప్పాలని కోరుకుంటున్నాను. కృష్ణానది జలాల తగాదాల్ని చిటికెలో పరిష్కారం మార్గం చూపించిన శ్రీ అంజయ్య తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఇక్కడ పాతుకోడానికి కూడా మరో చిటికె వేస్తారని ఆశిస్తున్నాను" అంటూ తన ఆశను వెలిబుచ్చారు.

"అవార్డులు ఎప్పుడు ఇచ్చేదరు?" ఒళ్ళంతా కళ్ళు చేసుకొని తారల్ని తన్మయంగా చూస్తూ అడిగాడొక తాత ప్రక్కనున్న తాతమ్మతో. "ఉష్! మాట్లాడకండి" అంటూ విసుక్కుని, దత్వారపు కళ్ళద్దాల్ని సర్దుకొని చూస్తోంది తాతమ్మ.

"ఇప్పుడు 'హంస' అవార్డుల బహూమతి ప్రదానం" అన్న ప్రకటన వినగానే, మరోసారి థియేటర్ చప్పట్లతో మారుమ్రోగిపోయింది.

వ్యాఖ్యాతగా శ్రీ జీడిగుంట రామచంద్రమూర్తి రంగంలోకి దూకారు.

ఆంధ్రభూమి పాఠకులే కాకుండా అశేష ఆంధ్ర ప్రజానీకాన్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రం 'ప్రేమాభిషేకం'. నిర్మాత వెంకట్ అక్కినేని ఉత్తమచిత్రం అవారును అంజయ్యగారిద్వారా అందుకున్నారు.

అవార్డులు అందుకున్న నటీనటుల సంతోషంకన్నా, చూడ్డానికి వచ్చిన ప్రేక్షకుల సంబరమే అధికంగా వుంది.

నాటి 'తాతా—మనవడు' చిత్రం నుండి నేటి 'ప్రేమాభిషేకం' చిత్రంవరకూ ఎన్నో కీర్తి శిఖరాల్ని అధిరోహిస్తున్న, చలనచిత్రసీమలో ఆల్‌రౌండ్ ఛాంపియన్‌గా తనకుతానే సరి అనిపించుకున్న దర్శక కేసరి శ్రీ దాసరి నారాయణరావుగారు ఉత్తమ దర్శక అవార్డును శ్రీ చంద్రబాబు నాయుడి ద్వారా స్వీకరించారు.

మేకప్పు వున్నా లేకున్నా తెర మీద వీరప్రేమను ఒలకబోస్తూ

# నగ్నంగా బ్లో అప్

## విదేశీచిత్రం

సెక్స్‌కింగ్‌గా పేరుతెచ్చుకున్న హాలీవుడ్ నటుడు బర్ట్‌రేనాల్డ్స్ 1972లో సరదాగా కాస్మోపాలిటన్ మేగజైన్‌కి నగ్నంగా పోజు



ఇచ్చాడు.

ఆ చిత్రం 'బ్లో అప్' కోసం ఆడవాళ్ళు ఎగబడ్డారు. పదిలక్షల కాపీలు అమ్ముడయ్యాయి.

ఆ పోజుకోసం బర్ట్‌రేనాల్డ్స్‌కి ఒక్క సెంట్ కూడా పారితోషికంగా ముట్టచెప్పలేదు మేగజైన్ వారు.

'మొగవాళ్ళు నగ్నంగావున్న ఆడవాళ్ళ చిత్రం తగిలించుకుంటారు తమ గదుల్లో. మరి ఆడవాళ్ళ సంగతి చూసేదెవరు?' అనుకుని నగ్నంగా కెమేరా ముందుకు వెళ్ళాడు ఆ నటుడు.

ఈ రోజుకీ బర్డ్‌రేనాల్డ్స్‌కి ఉత్తరాలు వస్తుంటాయి అనేక మంది భర్తలనించి మా ఆవిడ నీ ఫొటోని పడకగదిలోంచి తీయమంటే తీయడంలేదు' అంటూ.



...త్రికను విడుదల చేసిన దాసరి ★ శ్రీ ఎ.వి.యస్. నరసింహారావు వందన సమర్పణ



సృష్టికి మూలం ప్రేమే అని, ప్రేమాభిషేకాలు చేయించుకుంటూ ప్రేమనగర్ నుండి వచ్చిన యువరాజు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ఉత్తమ నటుడి అవార్డును శ్రీ కందనాతి చెన్నారెడ్డి ద్వారా అందుకున్నారు.

ఉత్తమ నటి కుమారి శ్రీదేవి షూటింగు వుండడంవల్ల ఫంక్షన్‌కి హాజరు కాలేకపోయింది. "నాటి బాలనటి, పదహారేళ్ళ వయసులో బేబీ నటి, నేడు ప్రేక్షకుల అభిమాన నటి శ్రీదేవి" అని వ్యాఖ్యాత అంటూండగా ప్రేక్షకులు శుభ్రంగా కుర్చీలనుండి లేచి నించుని చప్పట్లు కొడుతూండగా, "శ్రీదేవి రాలేదు"అని ముగించారు వ్యాఖ్యాత. సగంలో మానేయడం ఎందుకని, పూర్తిగా చప్పట్లు కొట్టారు ప్రేక్షక మహాశయులు.

ఎనిమిదేళ్ళ క్రితం ఎప్పుడో జగమేమాయ అనుకుంటూ సినీ జగత్తులో అడుగుపెట్టి, యిప్పటికి వంద చిత్రాలలో నటించిన వారాలబ్బాయి శ్రీ మురళీమోహన్ ఉత్తమ సహాయనటుడి అవార్డును నటుడు మోహన్‌బాబుగారి దగ్గిర నుండి స్వీకరించారు.

ఉత్తమ సహాయనటి శంకరాభరణం రాజ్యలక్ష్మి కూడా షూటింగ్‌వల్ల ఫంక్షన్‌కి రాలేకపోయింది.

ఉత్తమ విలన్ అవార్డును శ్రీ మోహన్‌బాబు, మంత్రివర్యులు ప్రభాకరరెడ్డిగారి నుండి అందుకున్నారు.

ఊరు పాలకొల్లు. పరికేది హాస్యం జల్లు. పేరు రామలింగయ్య అల్లు! అని వ్యాఖ్యాత పరిచయం చేయగానే థియేటర్‌లో మొత్తంమంది హర్షధ్వానాల్ని వెలిబుచ్చారు. ప్రేక్షకుల అభిమానాన్ని అంతగాపొందిన అల్లు నిజంగా ధన్యుడు. ఆయనకు ఉత్తమ హాస్య నటుడి అవార్డును, సినిమాల్లోగయ్యాళి గంగమ్మగా, గుండమ్మగా పేరుపొందినసూర్యకాంతంగారు, చేతిలో అప్పడాల కర్ర లేకుండానే, అవార్డును అల్లు రామలింగయ్యగారికి అందించారు.

ముసిముసి నవ్వులతో శరత్‌బాబును చూసింది రమాప్రభ. అర్థం చేసుకున్నాడు శరత్‌బాబు సరిగ్గా వాళ్ళిద్దరూ ఊహించినట్టే ఉత్తమ హాస్యనటి అవార్డును శరత్‌బాబు చేతులమీదుగా రమాప్రభ అందుకుంది, శతకోటి శరచ్చంద్రికలు కళ్ళలో మెరుస్తుండగా.

మాస్టర్‌హరి ఉత్తమ బాలుడిగా సోమయాజులుగారి దగ్గరకు నడచివచ్చి, ఉత్తమ బాలనటుడి అవార్డును అందుకుని, ఉల్లాసంతో ఊగిపోయాడు.

'కరుణామయుడు' విజయచందర్ దగ్గరకు వెళ్ళి వందనం చేసి ఉత్తమ బాలనటి అవార్డు అందుకుంది బేబీ వంశీకృష్ణ! పాపను కరుణామయుడు ఎత్తేసుకున్నాడు.

గంధర్వ గాయకుడు, బాలసుబ్రహ్మణ్యం ఉత్తమ గాయకుడిగా స్వరకర్త చక్రవర్తి దగ్గర్నుంచి అవార్డును అందుకుని, షేక్‌హాండ్ ఇవ్వబోయాడు.చక్రవర్తి బాలును గాఢాలింగనం చేసుకున్నారు. వాళ్ళిద్దరి స్నేహం అలాంటిది మరి!

సుందరం, సురుచిరం, సుకుమారం గానకోకిల సుశీల కంఠస్వరం! గానమధురిమ వర్ణించ ఎవరితరం హీరోయిన్ల పాలిట అపురూపవరం!


అంజయ్యగారి నుండి ఉత్తమ గాయనిగా అవార్డును అందుకున్నారు శ్రీమతి పి. సుశీల.


ఉత్తమ కథ అవార్డు రచయిత్రి శ్రీమతి డి. కామేశ్వరిగారికి నటి కవిత ఎలాంటి కవిత్వం చెప్పకుండానే, తియ్యగా నవ్వుతూ అదే కవిత్వం అనుకోమన్నట్టు,అవార్డును అందచేసింది.

డాక్టర్ సి. నారాయణ రెడ్డి ఉత్తమమాటల రచయిత జంధ్యాల గారికి అవార్డును అందజేస్తున్నప్పుడు చప్పట్లతో హాలు దద్దరిల్లింది.ముద్దమందారం చిత్రంతో ప్రేక్షకుల హృదయాల్ని దోచుకున్నారు జంధ్యాల.

ఉత్తమ సంగీత దర్శకుడిగా చక్రవర్తిగారికి చంద్రశేఖరరెడ్డి గారుఅవార్డును బహూకరించారు. అవార్డును అందుకొని, ప్రేక్షకుల కేసి తిరిగి చెయ్యి ఆడించారు. 'పాటపాడాలి' అన్న ప్రేక్షకుల కోరికకు చిరునవ్వు నవ్వుతూ "మరోసారి పాడతాను" అని అన్నారు.

కమనీయ దృశ్యాల్ని కనుల ముందుంచిన శ్రీ కస్తూరిగారికి ఉత్తమ ఛాయాగ్రాహకుడి అవార్డును ఆర్థికశాఖామంత్రి శ్రీ ప్రభాకరరెడ్డిగారు ఇచ్చారు.





★విజయమోహన్ మూకాభినయం

కలంతో కమనీయ సృష్టి. గళంతో గాన మధురిమ యివి రెండూ కలిస్తే బావుంటుందనుకుని, ఉత్తమ పాటల రచయిత అవార్డును డాక్టర్ సి. నారాయణ రెడ్డిగారికి ఎస్.పి. బాలుతో అందజేసారు.

శ్రీ సమరసింహారెడ్డి ఉత్తమ ఎడిటర్ అవార్డును కోటగిరి వెంకటేశ్వరరావుగారికి బహూకరించారు.

"కుమారి జయమాలినికి స్పెషల్ అవార్డు" అని ప్రకటించగానే, హాలు మరోసారి హర్ష ధ్వానాలతో విరాజిల్లింది.

బాల్కనీలో ఒక భావకవి "జయమాలిని పిల్ల, నాట్యంవల్లి, జనానికెల్ల, గుండెగుల్లి!" అన్నాడు. చుట్టూవున్న వాళ్ళు భేష్! అనగానే, ఉత్సాహంతో విజృంభించాడు. ప్రక్కనున్న వాళ్ళు బలవంతంగా అతన్ని ఆపవలసి వచ్చింది. పాపం అలా ఆయన కవితాగానానికి బ్రేక్ పడింది.

స్పెషల్ అవార్డును ముఖ్యమంత్రి అంజయ్యగారు కుమారి జయమాలినికి బహూకరించారు. నాట్యమయూరి జయమాలిని నమ్రతతో అంజయ్యగారికి పాదాభివందనం చేసింది. ప్రేక్షకులు 'భేష్....భేష్' అంటూ మెచ్చుకున్నారు. ఎంత అణకువ? ఎంత మర్యాద?

బహుమతి ప్రదానం జరుగుతున్నంతసేపు హాల్లో కుర్చీలు హాయిగా నిట్టూర్చేయి. ఎందుకంటే బహుమతి ప్రదానం జరుగుతున్నంతవరకు, ప్రేక్షకులు కుర్చీ చివరకు జరిగి ఏదో తెలియని భావోద్రేకంతో, ఎగ్సైట్‌మెంట్‌తో చూసారు.

అవార్డు గ్రహీతలు మాట్లాడితే బావుంటుందని ఎదురు చూసారు ప్రేక్షకులు.


ఉత్తమనటుడు శ్రీ అక్కినేని మాట్లాడుతూ, యింతవరకు తను ఎన్నోసార్లు ఉత్తమ నటుడిగా వివిధ సంస్థలనుండి, పత్రికలనుండి, ప్రభుత్వంనుండి అవార్డు అందుకున్నానని, నటుడికి ఆఖరి మెట్టు అంటూలేదు. చనిపోయే వరకూ నటుడు విద్యార్థిగా ఉండే అదృష్టం వుందని అన్నారు.

తర్వాత శ్రీ జంధ్యాల ప్రభుత్వం గుర్తించకపోయినా ప్రజలు, పత్రికలు గుర్తిస్తున్నందుకు, రచయిత అనే వ్యక్తి సినిమాకు బేక్‌బోన్‌గా వుంటాడని సినిమా పత్రిక గుర్తించినందుకు సినీరచయితల తరపున నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గెటప్‌లోనూ, సైజులోనూ నూతనత్వం సంతరించుకున్న ఈ పత్రిక నిత్యనూతనంగా వర్ధిల్లాలని ఆశిస్తున్నాను. ముఖచిత్రంగా జయమాలిని, విఘ్నేశ్వరుని వెయ్యడం

## లైట్సూన

# నిజంగా నిజం!

విజయవాడలో వ్యాపారం చేసుకుంటూ, నాటకాలు వేసుకుంటూ, రేడియో నాటికకుకూడా కారులో వెళ్ళే ఓ కుర్రాడు సడన్‌గా వ్యాపారంలో నష్టమొచ్చి



దాదాపు ఆస్తి అంతా పోగొట్టుకుని హనుమాన్ ప్రసాద్‌గారి ప్రోద్బలంతో మద్రాసొచ్చి 'దేవుడు చేసిన బొమ్మలు' చిత్రానికి మాటల రచయితగా మారాడు.

ఆ తర్వాత కె. విశ్వనాథ్, కె. రాఘవేంద్రరావు లాంటి ప్రముఖ దర్శకులతో పనిచేయడం, మంచి రచయితగా, విజయవంతమైన చిత్రాల రచయితగా పేరు తెచ్చుకోవడం, పోగొట్టుకున్న ఆస్తినంతా సంపాదించడం.

ఇదంతా ఏణ్ణర్థంలో జరిగిపోయింది. ఇది కేవలం అదృష్టమేకాదు. దానివెనకాల నిరంతర కృషి కూడావుంది.

లేకపోతే అయిదు సంవత్సరాల్లో ఎనభై అయిదు చిత్రాలకు మాటల రచయితగా పనిచేయడమంటే మాటలు కాదు.

ఆ రచయిత ఎవరో మీకు తెలిసే వుంటారు. ఆయన జంధ్యాల. రచయితగా ఆయనకు ఎంత పేరుందో మంచి మనిషిగా కూడా అంతే పేరుంది. ఆయన ఏమన్నా ట్రబుల్స్ పడ్డారేమో కానీ ఎవరికీ ఎప్పుడూ ట్రబుల్ ఇచ్చిన రుజువుల్లేవు. సాక్ష్యాల్లేవు.

ఎంతో బిజీగా వున్నలైన్ వదిలి మరోలైను ఎవరూ చేపట్టరు. అలాకూడా జంధ్యాల బోల్డ్ స్టెప్ తీసుకుని, 'ముద్దమందారం'తో దర్శకుడిగామారారు. ఇటీవల 'మగాడా మొగుడివికాకు' అనే చిత్రాన్ని ఔట్‌డోర్‌లో పూర్తిచేశారు. 'నాలుగు స్తంభాలాట' రవికళా మందిర్ చిత్రాలకు దర్శకత్వం వహించబోతున్నారు.

దర్శకుడిగా బిజీగా వుంటూ కూడా ఆయన రచనా వ్యాసంగాన్ని విడిచిపెట్టలేదు. ఇటీవల జంధ్యాలను కలసినపుడు, ఆయన గమ్మత్తయిన విషయం చెప్పారు.

సినిమా గ్లామర్ నానాటికీ ఎలా పెరుగుతుందో అందరికీ తెలుసు. సినిమా ప్రపంచంలోకి రావాలని, ఎలాగో అలా తెరమీద తన పేరు పడితే చాలని, మొహం కనిపిస్తే చాలని ఎంతో మంది ఎదురుచూస్తున్నారు.

జంధ్యాల "ముద్దమందారం" చిత్రంలో కథానాయిక వేషానికి అమ్మాయిని సెలెక్ట్ చేయడానికి ఎన్నోవూర్లు తిరిగారు. ఎంతో మందిని చూశారు. అలా తిరగడంలో ఆయనకు ఒక వూరిలో ఒక అమ్మాయి కనిపించింది.

ఆమెను చూడగానే "ఈ అమ్మాయే నా ముద్దమందారం" అనుకున్నారు జంధ్యాల. వెంటనే ఆ వూరిలో కొందరు పెద్ద మనుషుల సాయంతో ఆ అమ్మాయి తల్లిదండ్రులను కలిశారు. వాళ్ళు తమ అమ్మాయిని సినిమాల్లోకి పంపడానికి ఇష్టపడలేదు. ఎలాగయితేనేం వాళ్ళను కన్విన్స్ చేసి వొప్పించగలిగారు జంధ్యాల. కానీ ఆ అమ్మాయి సడన్‌గా వాళ్ళమధ్యకు వచ్చింది.

"సార్, నన్ను క్షమించండి. నేను సినిమాల్లోకి రాను" అంది.

"ఫరవాలేదమ్మా, నీకేం కాదు, అమ్మగారు, నాన్నగారు కూడా అంగీకరించారు గదా" అంటూ వొప్పించ బోతే ఆ అమ్మాయి ససేమిరా అంది. జంధ్యాల, పెద్ద మనుషులు ఇంకా నచ్చజెప్పబోయేసరికి—

"సార్, నా తల్లిదండ్రులు తెచ్చిన అబ్బాయిని పెళ్ళిచేసుకుని హాయిగా సంసారం చేసుకుందామనుకుంటున్నాను. అది మీకిష్టం లేదా?" అందా అమ్మాయి.

అంతా ఆశ్చర్యపోయారు. జంధ్యాల ఆమె ధైర్యాన్ని మెచ్చుకుని మరో అమ్మాయి అన్వేషణలో పడి, ఆనక పూర్ణిమను సెలక్ట్ చేసుకోవడం తర్వాత కథ.

ఈ రోజుల్లోకూడా సినిమా



ల్లోకి రాను అని నిక్కచ్చిగా చెప్పగలిగే అమ్మాయి లున్నారంటే ఆశ్చర్యమే మరి, కానీ ఇది నిజంగా నిజం!

—కొంపెల్లవిశ్వం



★ మధ్యాహ్నం హోటల్ నాగార్జునలో లంచ్

చాలా సముచితంగా వున్నది. దేవుళ్ళందరిలోనూ విఘ్నేశ్వరుడె అతి తక్కువ బట్టలతో వుండే దేవుడు. జయమాలినితో విఘ్నేశ్వరునికలిపి వేసిన ముఖచిత్రం అద్భుతంగా, అర్థవంతంగానూ వున్నది" అన్నారు

పిదప చక్రవర్తి యిలా మాట్లాడారు.

నమస్కారం....కృతజ్ఞత....శెలవ్ !


"ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడువంటి అవార్డులవలె ఉత్తమ పత్రిక అనే అవార్డును ప్రవేశ పెడితే, పత్రికల్లో స్టాండర్డుమరింత పెరగవచ్చని సూచన నిచ్చారు



మురళీమోహన్ మాటల్లో కూడా గ్లామర్ కురిపించారు.

జె.వి. సోమయాజులు చప్పట్ల గుర్తు ఈచప్పట్లకువున్న విలువను నటీనటుల బాధ్యతను తెలియ జేశారు.

దక్కన్ క్రానికల్ గ్రూప్ సర్క్యులేషన్ మేనేజరు శ్రీ నరసింహారావు వందన సమర్పణతో




'శ్రీ' హోటల్ జర్నలిజంపై దాసరి విసురు

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

అల్లు రామలింగయ్య, సూర్యకాంతంగారు మాట్లాడిందితక్కువే. ప్రేక్షకులు నవ్వింది ఎక్కువ.

మోహన్‌బాబు మైకు దగ్గరకు వచ్చి కొంచెం ఆవేశపడ్డారు. ఆ ఆవేశంలోనే గురువుతల్లిదైవం అయిన దాసరిగారికి కృతజ్ఞతలు చెప్పుకున్నారు.

సభ ముగిసింది.

చివరిలో డాక్టర్ జె. మోహన్ మూకాభినయం చేశారు.

ఇలాంటి ఫంక్షన్‌లు జన్మకో సారి చూస్తేచాలు అని ప్రేక్షకులంతా ఎంతో సంతృప్తిగా వెళ్ళి పోయారు.

• —ఎల్యూ నారాయణరావు

❀ ❀ ❀

# శ్రీదేవికి పాదాభివందనం!

ప్రేమకానుక చిత్రం ఔట్‌డోర్ షూటింగు కోసరం అరకు లోయకు వెళ్ళాం.

మేము వస్తున్నామని తెలిసి, అక్కడున్న జనమంతా మమ్మల్ని చూడడానికి తండోపతండాలుగ వచ్చారు. జనాన్ని కంట్రోల్ చెయ్యలేనంత పరిస్థితి ఏర్పడింది.

అరకు లోయంటే నాకెంతో యిష్టం. ఎటుచూసినా పచ్చగా కనిపించే ఆ చల్లటి వాతావరణంలో ఎంతో ఆనందాన్ని పొందుతాను.

నేను కారు దిగేసరికి జనసమూహం మరింత పెరిగింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా జనాన్ని అదుపులో పెట్టలేకపోతున్నారు. అంతమందిని చూసి క్షణకాలం భయపడ్డాను.

ఎలాగో తడబడేకాళ్ళతో ఆ జనం మధ్య నడుస్తున్నాను.

శ్రీదేవిగారు.... శ్రీదేవిగారు!

అంటూ జనం పిలుస్తున్నారు.

అందరికీ నమస్కారాలు చేస్తూ, వడివడిగా నడుస్తున్నాను.

హఠాత్తుగా ఒక అబ్బాయి గుంపును చీల్చుకుని నాముందుకు వచ్చి, నాకేసి క్షణకాలం చూసి చటుక్కుమని నా కాళ్ళమీదపడి చేతులతో నా రెండు పాదాల్ని గట్టిగా పట్టుకుని, పాదాభివందనం చేసాడు.

జనంలో గగ్గోలు ప్రారంభమైంది. కొంతమంది అతన్ని పైకలేవనెత్తడానికి ప్రయత్నించారు. కుదరలేదు. ఆఖరికి పోలీసులు అతన్ని బలవంతంగా పైకి లేవదీసి, కొట్టబోయారు.

నా మనస్సు చివుక్కుమనిపించి, గబాగబా పోలీసులకు అడ్డంపడి, వాళ్ళను కొట్టనీయకుండా వారిస్తూ,

"దయచేసి అతన్ని ఏమీ చెయ్యకండి " అని చెప్పాను.

పోలీసులు అతన్ని విడిచి పెట్టేరు.

తర్వాత రూంకు వెళ్ళినతర్వాత నాకు ఒకటే ఆలోచనలు.

## షూటింగ్ అనుభవం

ఎందుకా అబ్బాయి అలా చేసాడు? నా మీద జనానికి యింత అభిమానం వున్నదా?

ఇలా పలురకాలుగా ఆలోచించుకుంటూ షూటింగ్ స్పాట్ దగ్గరకు వెళ్ళాను.

అనుకూలమైన వాతావరణం. ఎటువంటి అవాంతరాలు లేకుండా షూటింగ్ జరుగుతోంది. షూటింగ్ చూడ్డానికి చాలామంది జనం వచ్చారు.

సైలెన్స్ అన్నారు డైరక్టర్

వాతావరణం నిశ్శబ్దంగా మారింది. సడన్‌గా నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ "శ్రీదేవిగారూ, నా జన్మ ధన్యమైంది " అన్న అరుపు వినిపించింది.

ఆ మాట వినబడిన వైపు చూసాను.

దూరంగా ఒక చెట్టుపై నుండి యిందాక నా కాళ్ళపైబడిన అబ్బాయి ఆనందంతో చెయ్యి ఊపుతున్నాడు.

అప్రయత్నంగా నా కళ్ళు చెమర్చాయి. నాపై యింత అభిమానాన్ని పెంచుకున్న ఈ సోదరుడి ఋణం ఎలా తీర్చుకోను??





★ రాత్రి డిన్నర్‌లో

# దూరదర్శిని

శ్రీదేవి తెలుగు చిత్రాలకు కాల్షీట్స్ యివ్వకుండా తమిళ చిత్రాలు ఎక్కువ అంగీకరిస్తోంది అనే వదంతి బయలుదేరిందీమధ్య.

ఈ విషయాన్ని ఆమె దృష్టికి తెచ్చినప్పుడు నవ్వి

"అలాంటిదేమీలేదు. రెండేళ్ళనాడు అంగీకరించిన తమిళ చిత్రాలకు యిప్పుడు యిచ్చాను కాల్షీట్స్.

అంతేగాని తెలుగుని వదిలి తమిళ చిత్రాలకు వెళ్ళటంలేదు" అన్నదామె.







తమిళంలోకూడా రజనీకాంత్, కమలహాసన్‌లతో మాత్రమే మూడు నాలుగుచిత్రాల్లో నటిస్తున్నది. అవి తప్ప ఆమెకున్నవన్నీ తెలుగు చిత్రాలే!

తెలుగులో నెంబర్ వన్ హీరోయిన్‌గా పరిగణింపబడుతూ ఎంతో బిజీగా వున్నది శ్రీదేవి.

పైగా కొత్త సంవత్సరంలో ప్రారంభం కావలసిన అనేక చిత్రాలకు కాల్షీట్స్ యివ్వవలసి వున్నదామె.

ఇపుడు వస్తున్న చిత్రాలలో 'బంగారు కానుక,' 'బంగారు భూమి,' 'బొబ్బిలి పులి' ఆమెకు చక్కని పేరు తెచ్చిపెట్టే చిత్రాలు.

* * *

జయప్రద నటించే హిందీ చిత్రాలు అయిదు కొత్తసంవత్సరంలో ప్రారంభంకాబోతున్నాయి.

తెలుగు చిత్రాల్లో వున్న డిమాండే ఆమెకు హిందీ చిత్రాల్లో కూడా వుంది. రానున్నచిత్రాలలో 'మేఘసందేశం,' 'స్వయంవరం' 'ఏకలవ్య,' తెలుగు, 'టాల్‌రీ,' 'దిల్ ఎ నాదాన్' హిందీచిత్రాలు ఆమె నటజీవితంలో ముఖ్యమైన మలుపు తీసుకొచ్చేవిగా భావించవచ్చు.

* * *

జయసుధ మార్కెట్ చాలా స్టడీగా వుంది.

ఆమె నటించిన 'సత్యభామ' చిత్రం చాలా సైలెంట్‌గా గొప్ప వసూళ్ళను తెచ్చిపెట్టింది. కేరెక్టర్ వుండాలిగాని, అది ఎటువంటిదైనా అద్భుతంగా పోషించి రక్తి కట్టించి తనకు తానే సాటి అనిపించుకోగల నటి జయసుధ.

కొత్త సంవత్సరంలో వచ్చే చిత్రాలలో 'రాగదీపం,' 'మేఘసందేశం,' 'డాక్టర్–సినీయాక్టర్,' 'కోరుకున్న మొగుడు,' 'భలే కాపురం,' 'మధురస్వప్నం'– జయసుధ ఇమేజ్‌ను పెంచే చిత్రాలు. * * *

మోహన్ కుమార్




అందాల తార 'రాధ'

## శోభన్‌బాబు

అతి చిన్నపాత్రల నుండి, ఆంధ్రుల అందాల నటుడిగా మారిన మీ అనుభవం ఏమిటో? ఒక్కమాటలో చెప్పండి చూద్దాం?

—కె. వి. మాధురి (విజయవాడ)

కృషితో నాస్తి దుర్భిక్షం!

సక్సెస్, ఫెయిల్యూర్‌ని మీరు ఒకేవిధంగా తీసుకుంటారా?

—సి. రాజానందం (గుడివాడ)

ప్రయత్నిస్తాను

అందాల హీరో కాబట్టి మీకు ప్రేమలేఖలు చాలా వస్తుంటా యనుకుంటాను. మీరు వాటి నన్నింటినీ జోక్‌గా తీసుకుంటారా?

—డి. సురేఖ (భీమవరం)

సీరియస్‌గా తీసుకునే "ఓపిక" లేదు.

ఇప్పటివరకూ మీరు నటించిన పాత్రల్లో మీ నటనకు పరీక్షపెట్టిన పాత్ర ఏదంటారు?

-ఐ. త్రివేణి (బండారులంక)

"వంశగౌరవం" ❋ ❋ ❋



# జవాబులు ❀ జవాబులు



## శ్రీదేవి

చిన్నతనంలో ప్రముఖ హీరోలకు కూతురుగానటించి, ఇప్పుడు అదే హీరోలతో హీరోయిన్‌గా నటిస్తున్నారు కదా! ఇది తలచుకున్నప్పుడు మీరెలా ఫీలవుతారు?

-డి. మాధవీలత (చీరాల)

అసలుచిన్నప్పుడు ప్రముఖ హీరోలసరసన హీరోయిన్‌గా నటిస్తానని నేనెన్నడూ అనుకోలేదు అది నా అదృష్టం. ఇది తలచుకున్నప్పుడల్లాచాలా గొప్పగా ఫీలవుతాను.

మీ అసలు పేరు శ్రీదేవేనా? లేక సినిమాల్లోకి వచ్చిన తర్వాత మార్చుకున్నారా?

—ఎస్. మురళి (విజయవాడ)

నా అసలు పేరు శ్రీదేవి తల్లిదండ్రులు పెటిన పేరది.

మీరు ఎక్కువగా ఎలాంటి తరహా సినిమాలనుచూస్తుంటారు? తర్వాత మీరు నటించిన ప్రతి చిత్రం మీరు చూస్తారా?

—ఎ.ఇ. వెంకటయ్య (వరంగల్)

'ఓమెన్', 'ఎగ్జార్సిస్' వంటి సినిమాలంటే ఎక్కువ ఇష్టం. పోతే నేను నటించిన ప్రతీ చిత్రం చూడాలనే వుంటుంది. ఔట్‌డోర్ షూటింగుల వల్ల కొన్నిసార్లు చూడ్డం కుదరదు.

మీ ఇంట్లో జరిగే ప్రతీ పండుగకు యితర నటీనటులను ఆహ్వానిస్తారా?

—బి. సుందరమూర్తి (తువి)

ఆహ్వానిసాను ❋ ❋ ❋

ప్రశ్నలతోపాటు మీపాస్‌పోర్టుసైజుఫోటో

## కవిత

ప్రెసిడెంటు పేరమ్మ చిత్రంలో అద్భుతమైన నటనని కనబరచిన మీరు, మీ తదుపరి చిత్రాల్లో ప్రాముఖ్యత లేని పాత్రల్ని అంగీకరంచడంలో మీ ఉద్దేశం ?

—డి. కరీముల్లా (హైదరాబాదు)

ముఖ్యంగా ప్రేక్షకులకు దూరం కాకుండా వుండాలనే సంవత్సరానికి ఒకటి రెండు తప్ప మిగిలినవన్నీ ప్రాముఖ్యతి గల పాత్రల్లోనే నటిస్తున్నాను. మీకో గుడ్ న్యూస్ ఈ సంవత్సరములో అన్ని హీరోయిన్ పాత్రల్నే వేస్తున్నాను.

మీరు నటించిన చిత్రాన్ని చూస్తున్నప్పుడు, మీ పాత్రను మాత్రం చుస్తారా? లేక పూర్తి చిత్రాన్ని చూస్తారా ?

-ఎన్. సాలమన్‌రాజు (నెల్లూరు)

పూర్తి చిత్రాన్ని చూస్తూ, నా పాత్రను కాస్త ఎక్కువ ప్రాముఖ్యంగా చూస్తాను. అంటే, నా పాత్రను సరిగా నటించానా? లేదా? అని ఆలోచిస్తూ చుస్తానండి !

మీకు సంక్రాంతి అంటే ఇష్టమా? దీపావళి అంటే ఇష్టమా?

—ఐ. ప్రసన్నరావు (గుడివాడ)

నాకు దీపావళి అంటేనే ఎక్కువ ఇష్టం. ❋ ❋ ❋



# పాఠకుల ప్రశ్నలకు తారల జవాబులు

## కృష్ణంరాజు



ఒకప్పటి విలన్, యిప్పుడు హీరో ఎలా అయ్యాడంటారు ?

—వి. నిర్మలాదేవి (జడ్‌చెర్ల)

నటుడికి ఏ పాత్ర అయినా ఒక్కటే అలాగని అందరూ సినిమా నటులు కాలేరు ఒకవేళ సినిమా నటులైనా స్టార్స్ కాలేరు. స్టార్స్ అవ్వటానికి అదృష్టం, కృషి కారణం అంటారు నాకు తెలియదు కానీ ఆ పై రెండూ వుండటం వల్లనేమో విలన్‌గా వున్నప్పుడూ స్టార్‌నే యిప్పుడూ హీరోగానూ స్టార్‌నే అంటే హీరో అయినా, విలన్ అయినా కృషి, అదృష్టం వుండాలంటాను.

మీరు చిత్రరంగంలో ఎలా ప్రవేశించారో తెలుసుకోవాలని వుంది ? —ఆర్. సత్యనారాయణ (విజయనగరం)

యాక్సిడెంటల్. ❋ ❋

పంపండి. తారలతో ముఖాముఖీ ప్రచురిస్తాం.

# స్టూడియో సంచారం

## భలేకాపురం

### చూస్తే ఏముందిరా దోస్తీ రమ్మందిరా

సాయంత్రం నాలుగు గంటలు కావస్తోంది. సన్నటి తుంపర పడుతూండగా శారదా స్టూడియోకి వెళ్ళి, గేట్ కీపర్ భుజాన్ని తట్టి లోపలేం జరుగుతుందని అడిగాను. అతను నోరు తెరిచేలోపల ప్రక్కనున్న ఔత్సాహిక నటుడొకరు.

"చూస్తే ఏముందిరా! నీ దోస్తీ రమ్మందిరా?"

అంటూ గెంతులు వెయ్యడం మొదలెట్టాడు. ఇదే సందని మరొకడు తాళం వేయడం మొదలెట్టే సరికి, వాళ్ళధోరణికి యించుక కంగారుపడి, ఫ్లోర్‌లో ఏదో ఉషారైన నాట్యం జరుగుతుందని ఊహించి, యినుమడించి వుత్సాహంతో ఫ్లోర్‌లోకి వెళ్ళాను.

రకరకాల రంగుల బల్బులు కళ్ళను జిగేల్ మనిపిస్తున్నాయి. బ్యూటిఫుల్ సెట్ మధ్య నర్తకి టి.రాజేశ్వరి కేబరే దుస్తుల్లో మిలమిల మెరుస్తుంది. పొదుపుగా కుట్టించిన దుస్తుల్లో పొందికగా కనిపిస్తున్న రాజేశ్వరిని చూస్తూ, షూటింగు చూడ్డానికి వచ్చిన రసికుల్లో ఒక రసిక శిఖామణి.

'సినిమాల్లో హీరో, హీరోయిన్ తల్లీ, తండ్రి, అక్కచెల్లెళ్ళు అందరికీ బట్టలు బాగానే, నిండుగా వుండేటట్టు డబ్బులు ఖర్చు పెడతారు నిర్మాతలు. కానీ కేబరే డాన్సర్ దగ్గరకు వచ్చేసరికి మాత్రం యింత పొదుపుగా కుట్టిస్తారు! ఇదేం చోద్యమో!" అని ముక్కున వేలేసుకున్నాడు.

విజిల్ శబ్దం. వెంటనే మ్యూజిక్కు ఆరంభం అయింది. మాంచి ఊపు కలిగించే సంగీతానికి, రాజేశ్వరి, ఒళ్ళంతా కదిలించేస్తూ విచిత్రంగా మెలికలు తిరిగిపోయింది.

### ఈయన డాన్సే బాగుంది

"ఆ....ఆ....అలా కాదు" అంటూ అడ్డుపడ్డారు డాన్స్ డైరెక్టర్ శివసుబ్రహ్మణ్యం.

"మరి ఎలా?" అన్నట్లు కళ్ళను టపటపామని ఆర్పింది రాజేశ్వరి.

"ఇలా" అంటూ మ్యూజిక్కు అనుగుణంగా అద్భుతంగా ఆడేయడం మొదలెట్టారాయన.

"ఆ అమ్మాయికన్నా ఈయన డాన్సే చాలా బావుందే!" అన్నారొకరు.

"బాగానే వుంటుంది కానీ, ఆయన సినిమాలో ఆడితే మన వాళ్ళు చూడరు. అమ్మాయి ఆటలోనే అందంవుంది" అని మరొకడు సందేహాన్ని తీర్చాడతనికి.

ఈ లోపల డాన్స్ డైరెక్టర్ సూచనలతో మళ్ళీ సిద్ధంఅయింది రాజేశ్వరి. అంతవరకూ ఈ హంగామానిచూస్తున్న దర్శకులు ఎన్. గోపాలకృష్ణ.

"కమాన్ రెడీ!" అన్నారు.

గుండ్రంగా అమర్చబడ్డ రంగుల అద్దాల వైపు తిరిగి, కెమెరాకు వీపును చూపిస్తూ, పొజిషన్‌లో నిలబడిందిరాజేశ్వరి.

### క్లాప్ ఎక్కడ కొట్టాలి?

'క్లాప్' అంటూ అరిచారు కెమెరామెన్.

క్లాప్‌బాయ్‌కి రాజేశ్వరి ముందు నుండి క్లాప్‌కొట్టాలా? లేక వెనక నుండి క్లాప్ కొట్టాలో తెలియక, సందిగ్ధంలోపడి, ఆఖరికి తెగించి, రాజేశ్వరి ముఖం ముందు క్లాప్ బోర్డు పట్టుకున్నాడు.

కెమెరామెన్ ఆర్. మధుసూదనం.

"కెమెరా ఈ వైపు వుంటే మరోవైపు క్లాప్ కొడతావేంటి? ఆవిడ వెనకనుండి క్లాప్‌యివ్వు." అంటూ ఒక్కడే నవ్వడం మొదలెట్టారు.


'బ్రతుకు జీవుడా,' అని క్లాప్ కొట్టాడతను. కన్నార్పకుండా రాజేశ్వరి అందాల్ని చూస్తుంది కెమెరా.

చూస్తే ఏముందిరా
నీ దోస్తీ రమ్మందిరా

గిటార్ ఫోర్స్‌కు డ్రమ్స్ బీట్స్‌కు బొంగరంలా తిరుగుతూ ఆడుతుంది. "నేను దోస్తీనా? కానా?" అన్నట్టు చూస్తూ నిలబడ్డాడొకడు.

"ఆకాశం వెన్నెలంటి జిన్ను తాగి ఆడింది.





రజనీకాంత్ మాధవి 'మీసంకోసం'

భూగోళం మైకం వచ్చి గుండ్రంగా తిరిగింది"

అన్న జాలాది గీతానికి, ఎస్. జానకి మత్తు కంఠంతో పాడుతుంటే, మత్తెక్కించేటట్టు రాజేశ్వరి ఆడుతుంది. ఆ క్లబ్ డాన్స్‌ను చూస్తూ చంద్రమోహన్ కూడా పరవశిస్తాడు.

'కట్' అన్నారు దర్శకులు. షాట్ బ్రహ్మాండంగా వచ్చింది. అలసి రాజేశ్వరి 'హమ్మయ్య' అని వెళ్ళి కుర్చీలో కూర్చునే సరికి.



సినిమా పత్రిక ఫొటోగ్రాఫర్ "ఫొటోలు కావాలంటూ వెంట పడ్డాడు. అరగంట సేపు ఆ తతంగం జరిగింది.

మళ్ళీ పాట మొదలైంది. "భూగోళం మైకం వచ్చి గుండ్రంగా తిరిగింది" వినే సరికి, నిజంగానే నా తల తిరిగి, తడబడే కాళ్ళతో సెకండ్ ఫ్లోర్‌లోకి వెళ్ళి నిలబడ్డానో లేదో !

**సెకండ్ ఫ్లోర్‌లో డిష్యూం డిష్యూం**

ఎదురుగుండా అరబ్బు వేషాలతో డజనుమంది దుండగులు "ధాం....ధీం...డిష్యూం" అన్న శబ్దాలతో తన్నుకుంటూ, ఒక్కొక్కడూ మేడమీద నుండి కిందకు దూకడం మొదలెట్టారు. కత్తులు, కఠార్లతో విజృంభిస్తున్న వాళ్ళను చూసేసరికి గుండె తారెత్తి, "ఇదేం సినిమా షూటింగ్? అని అడిగాను,

వాడేదో అర్థంకాని భాషలో గొణిగాడు. నా అవస్థ కనిపెట్టిన వెల్‌విషర్ ఒకడు "ఇది ఒరియా పిక్చర్ షూటింగు. పేరు 'దేక్ ఖబర్ రాక్ నజర్'. ఇందులో శ్రీరాం పాండే, ఉత్తమ్, సుజాత, సుధ మొదలగువారు నటిస్తున్నారు. ఇంకా ఏమైనా వివరాలుకావాలా?" అని అడిగేసరికి

అంతలో అరబ్బు వేషంలో వున్న ఒక దుండగుడు నా వైపు విసురుగా వచ్చిపడి, నాలుగు పల్టీలు కొట్టాడు. కాస్త ఆలశ్యం చేస్తే ఈ సారెక్కడ నా మీద పడతారోనని భయం వేసి, మొదటి ఫ్లోర్‌లోకి పరిగెత్తాను. షూటింగు ముగించుకుని తాపీగా కూర్చుని వున్నారు దర్శకులు ఎన్. గోపాలకృష్ణ. చిత్రం ఎప్పుడు పూర్తవుతుందని అడి

## స్టూడియో సంచారం

రాధిక 'కిరాయిరౌడీలు'

గాను ఆయిన్న. "ఇంకా పద కొండు పన్నెండు రోజులు షూటింగు మిగిలివుంది. చిత్రాన్ని డిసెంబర్ నెలాఖరుకు విడుదల చెయ్యాలన్న ప్లాన్‌లో వున్నాం" అన్నారు. 'శుభం' అని బయలు దేరి వచ్చేశాను.

జాన్ వాక్ ఇంటర్నేషనల్ వారి "భలేకాపురం" చిత్రంలో ప్రధాన తారాగణం: జయసుధ, చంద్రమోహన్, సత్యనారాయణ, గిరిబాబు, రాజబాబు, గీత, రమాప్రభ తదితరులు.

మాటలు: జంధ్యాల, పాటలు: ఆత్రేయ, వేటూరి, జాలాది, సంగీతం: కె.వి.మహదేవన్ కెమెరా: ఆర్. మధుసూదన్, సెల్వం, కళ: కళాధర్, కూర్పు: కె.సత్యం డాన్స్ డైరెక్టర్: శివసుబ్రహ్మణ్యం, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ఎన్. గోపాలకృష్ణ, నిర్మాతలు: జి. అప్పారావు, ఎస్. తాజుద్దీన్.

## 'నాలుగు స్తంభా లాట' పాట

జుట్టు మెరిగిన జెమిని స్టూడియోకి పరిచయమెందుకు? కాబట్టే తిన్నగా అటూఇటూ చూడకుండా రికార్డింగు రూంలోకి వెళ్ళిపోయాను.

సమయం ఉదయం తొమ్మిది గంటలు కావస్తోంది. పూజకు తగిన ఏర్పాట్లు కనిపిస్తున్నాయి. ఎప్పుడూ వైట్ అండ్ వైట్ బట్టల్లో డీలైట్‌గా వుండే నవతా కృష్ణంరాజుగారు హోలైట్‌గా అందర్నీ ఆహ్వానిస్తున్నారు.


ఇద్దరు పురోహితులు పాతిక కొబ్బరికాయల్ని కొట్టి, మంత్ర పారాయణం మొదలెట్టారు. శబరి క్షేత్రానికి వెళ్ళే బట్టల్లో జంధ్యాల గారు చేతులు జోడించి పూజ దగ్గర నిలబడి వున్నారు.

'ముద్దమందారం' చిత్రంతో అందరినీ ముగ్ధుల్ని చేసినందుకు కాబోలు ఆయన ముఖం కళకళలాడిపోతుంది

హార్మనీ పెట్టె ముందేసుకుని రాజన్‌గారు (రాజన్ + నాగేంద్ర) సా....పా...స...అంటూ ట్యూన్ కట్టడంలో నిమగ్నమయ్యారు.

## పాటకుముందు పూజ!

'త్యాగరాజపూజ్యాం కరిష్యే' అంటూ కర్పూరాన్ని వెలిగించి,



## కడుపుతోవున్న పులి

వి. కె. రామస్వామి తమిళ చిత్రరంగంలో విశిష్టమైన స్థానాన్ని సంపాదించాడు. చక్కటి క్యారెక్టర్ యాక్టర్. హాస్యప్రియత్వం కలవాడు. ఒకచిత్రంలో ఆయన పులివేషం వెయ్యాల్సివచ్చింది. ఎంత జాగ్రత్తగా వేషంవేసుకున్నా, ఆయన పొట్టమాత్రం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. అది గమనించిన ప్రముఖ హాస్యనటి మనోరమ

"పులి ఎక్కడన్నా ఇలావుంటుందాండీ?" అంటూ ఎగతాళి చేసింది. దానికి వి. కె.రామస్వామి

"ఇది గర్భంతోవున్న పులి!" అని అన్నారో లేదో, అక్కడున్న వారందరూ ఘొల్లుమని నవ్వి, తమతమ కడుపుల్ని జాగ్రత్తగా పట్టుకున్నారు పగిలిపోతుందేమోనని!!






# స్టూడియో సంచారం

గంట గణగణలాడించేసరికి, నేను చిటుక్కుమని నిర్మాత కృష్ణంరాజు గారికేసి చూశాను.

ఆయనింకా ఆహ్వానితుల్ని పలకరించడంలోనే బిజీగా వున్నారు. కొబ్బరికాయను కొట్టమన్నా కొట్టక.

"అదేదో, మీరే చూడండి!" అన్నారు.

"మా ప్రొడ్యూసర్ గారికి దేముడికన్నా మంచి, మానవత్వం మీదే ఎక్కువనమ్మకం. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అన్నది ఆయన సూక్తి!" అంటూ నా క్వశ్చన్ మార్కు ముఖాన్ని సరిచేశారు కృష్ణమోహన్.

# స్టూడియో సంచారం

రికార్డింగు పూజ ముగిసే లోపల శ్రీమతి సుశీలగారు కూడా వచ్చారు. మల్లెమాల సుందరరామిరెడ్డిగారు పూజకువచ్చి, పూర్తి కాగానే నిర్మాతకు బెస్ట్ విషెస్ చెప్పి, అర్జంటు పనులున్నాయని హడావిడిగా వెళ్ళిపోయారు.

## సుశీల గొంతులో పల్లవి

స్వరకర్తలు రాజన్ నాగేంద్ర పదిహేనుమంది వాద్యకారులతో స్వర రచనకు పూనుకున్నారు. సమయం గడిచింది. చక్కటి

చెయ్యాలని తోచదు. నా... అలానే అనిపించింది. కానీ. మా వాళ్ళు ఊరుకోరని. పాట పూర్తవగానే బయలుదేరాను.

డిసెంబర్ 7,8,9 తేదీలలో ఈ చిత్రంలోని పాటలన్నీ రికార్డు చెయ్యబడ్డాయి. ఈ చిత్రం. షూటింగు కార్యక్రమం అరకులోనూ విశాఖపట్నం ప్రాంతాలలో త్వరలో ప్రారంభం అవుతున్నట్లు ఒకే షెడ్యూల్లో చిత్రాన్నిపూర్తిచేయడానికిఏర్పాట్లు చేసామని అన్నారు నిర్మాత కృష్ణంరాజు గారు.




రాగం. ఉదయించింది. వేటూరి అమృత లేఖిని నుండి వొలికింది అమృతం. రిహార్సల్ పూర్తయింది. రికార్డింగ్‌కు అందరూ సిద్ధమయ్యారు.

పి. సుశీల గారు తన తియ్యటి కంఠాన్ని విప్పింది.

దొరల నీకు కనుల నీరు
దొరలదీ లోకం మగ
దొరలదీ లోకం
కనులలోనే దాచుకోవే
కడలిలా శోకం
కన్నెపడుచులా శోకం.


ఆ జోలపాటకి మగతగా కళ్ళు మూతలు పడ్డాయి. కమ్మగా హాయిగా, సుశీలగారు పాడుతుంటే. వినేవాళ్ళకు మరోపని

చిత్రంలో ప్రధాన తారగణం ప్రదీప్, సురేష్, పూర్ణిమ, అన్నపూర్ణ, తులసి, వీరభద్రరావు మొదలైన వారు ముఖ్యభూమికలు నిర్వహించగా, మరో సరికొత్త కథానాయికను ఈ చిత్రం ద్వారా పరిచయం చేస్తున్నారు.

కెమెరా : గోపాల రెడ్డి. నిర్వహణ : ఎస్. అచ్యుత రామరాజు, రచన. దర్శకత్వం. జంధ్యాల, నిర్మాత : ఎస్. కృష్ణంరాజు.



## జయప్రద హిందీ పాఠాలు



జయప్రద ఇప్పుడు హిందీ చాలా బాగా మాట్లాడుతుంది. అన్నారు బొంబాయినుంచి వచ్చిన ఒక ఫొటోగ్రాఫర్.

"ఎలా?" అని అడిగేటప్పుడు— తనకూడా బొంబాయి నుంచి వచ్చిన ఒక చెలికత్తెను వుంచుకుంటుంది. ఎప్పుడూ ఆమెతో హిందీలోనే మాట్లాడి తన భాషను అభివృద్ధి చేసుకుంటున్నదని జయప్రదకు బొంబాయిలో మంచి భవిష్యత్తు వుందని తెలియజేశాడు ఫొటోగ్రాఫర్.

ఏటువంటి స్వార్థమూ లేని ఈ కామెంట్ జయప్రద హిందీ పరిశ్రమలో స్థానాన్ని సృష్టం చేస్తుందని వేరే చెప్పక్కర్లేదు

# స్టూడియోల సంచారం

## బొబ్బిలిపులి

చుట్టూ విశాలమైన కాంపౌండు వాల్. మధ్య రెండులక్షల రూపాయల వ్యయంతో అత్యద్భుతంగా వేసిన బొబ్బిలిపులి స్థావరం సెట్.

రోడ్డుమీద నుండి కనబడుతున్న ఆ సెట్‌ను చూస్తున్నకొద్దీ ఎలాగన్నా లోపలికి వెళ్ళి, పూర్తిగా తిలకిద్దామన్న తపన చూసేవాళ్ళందరికీ కలుగుతుంది. కానీ, గేటు దగ్గరున్న ఘూర్ఖా, సినిమాకు సంబంధించిన వాళ్ళను మాత్రమే లోపలికి పంపిస్తూ, మిగతా వాళ్ళకు 'నో ఎంట్రీ' బోర్డులా నిలబడి వున్నాడు.

గేటుదాటి లోపలికి అడుగు పెట్టానో లేదో 'భోయ్' మన్న శబ్దం కర్ణపుటాన్ని ఛేదించేసరికి అదిరిపోయి, అక్కడే నిలబడి దిక్కులు చూసేసరికి,

"భయపడకండి. అది 'జనరేటర్' శబ్దం. లోపలికి వెళ్ళం డన్నాడు గేటుకీపర్ నవ్వుతూ. 'తస్సదియ్యా!' ఏనుగంత వుందండీ ఆ జనరేటర్. సెట్ మొత్తానికీ అదే కరెంటు సప్లయి చేస్తుంది.



## 100 లారీల ఇసుక

షూటింగుకు ముందు రెండు రోజులు భోరున వర్షం ఏడుస్తూ కురిసింది కాబట్టి, సెట్ లోపల మోకాలు ఎత్తు నీరు నిలిచింది. షూటింగు అనివార్యం కాబట్టి, ఇరవై కిలోమీటర్ల దూరం నుండి వందలారీల ఇసుకను తెచ్చి, సెట్‌లో నిలిచిన నీటిని మాయం చేసేసరికి, యూనిట్ వాళ్ళ తల ప్రాణం తోకకు వచ్చింద.

సెట్‌లో కల్కి అవతారం దాల్చిన విష్ణుమూర్తి విగ్రహం పదడుగుల పరిమాణం ఎత్తులో వుంది. విగ్రహం పాదాల వద్ద కుంకుమ, పువ్వులు చెల్లా చెదురుగా పడివున్నాయి. నేను అక్కడికి వెళ్ళేసరికి ఆ సన్నివేశం పూర్తయింది. ప్చ్! ఏంచెయ్యను.

'నువ్వెక్కవలసిన రైలు ఒక జీవితకాలం లేటు' అన్నారొక కవిగారు. బహుశా నాలాటి వాడిని చూసే ఆ మాట అని వుంటారు.

విగ్రహం పక్కనే కుర్చీలో బందిపోటు దొంగల నాయకుడు వేషంలో ఎన్టీ. రామారావు కళ్ళు మూసుకుని, గంభీరముద్రనుదాల్చి వున్నారు. అద్భుతమైన గెటప్ ఆయనది. ఒక పత్రికా విలేఖరి గబగబా ఆయన దగ్గరకు పలకరిద్దామనివెళ్ళి తపోనిష్టలో కూర్చున్నట్టున్న ఎన్టీ ఆర్ గంభీరానికి జడిసి కిమ్మనకుండా ప్రక్కకు వచ్చేశాడు.

## సంజయ్‌ఖాన్ గీత

హిందీ నటుడు సంజయ్‌ఖాన్ ఇప్పుడు 'భగవద్గీత'ను చిత్రంగా తీసే ప్రయత్నాల్లో వున్నాడు. కురుక్షేత్రసంగ్రామం ఈచిత్రంలో ముఖ్యపాత్ర వహిస్తుందట. "ఈ చిత్రంలో పేరుమోసిన తారలెవరూ వుండరు. ఢిల్లీ, పంజాబ్, కలకత్తా నగరాల్లోని ప్రముఖ కళాకారుల్ని వెతికి, ఈ చిత్రంలోని పాత్రలకు నియోగిస్తారు. ఇందులో నేనే వేషమూ వెయ్యబోవటం లేదు. భీముడు, అర్జునుడు, కృష్ణుడు పాత్రలకు సరిపోయేవారి కోసం ప్రయత్నిస్తున్నాను" అన్నారు పంజయ్‌ఖాన్.



రాజకీయాలకన్నా సినిమాలోనే గ్లామరెక్కువ సార్!! మీరు భీముడి పాత్రకి సరిపోతారు సార్!!!

# స్టూడియో సంచారం

## ఎవర్ బిజీ దాసరి

బురచిగావున్న సెట్లో ఒక ప్రక్కగా కుర్చీలోకూర్చుని తీయబోయే సన్నివేశానికి సంభాషణలు రాస్తున్నారు దాసరి. రాసినదాన్ని పైకిచదువుతూ అక్కడక్కడా మార్పులు, చేర్పులు చేస్తుండగా కెమెరామెన్ మణిగారు వచ్చి 'షాట్ రెడీ' అన్నారు.

'వస్తున్నా' అని రాసిన డైలాగులతో దాసరి నారాయణరావు సన్నివేశాన్ని వివరించడంకోసం ఎన్టీ ఆర్ దగ్గరకువెళ్ళారు.

ఎప్పుడు? ఎలా? వచ్చారో ఏమో జగ్గయ్యగారు పోలీసుఅధికారి వేషంలో ఎన్టీ ఆర్ దగ్గర కూర్చుని కబుర్లుచెబుతూ ఒకవైపు తనమేకప్ను సరిదిద్దుకుంటున్నారు.

దాసరి షాట్ను ఎన్టీ ఆర్కు, జగ్గయ్యకు వివరిస్తుండగా ఆ దరిదాపులవైపు ఎవ్వరినీ రానీయకుండా సెక్యూరిటీ గార్డుల్లా నిలబడ్డారు అసిస్టెంట్స్.



## గుహలో షూటింగ్

విశాలమైన ఆ కొండ గుహ సెట్లో దాదాపు ఇరవై మంది బందిపోటు దొంగలు కాకీదుస్తుల్లో తుపాకులు ధరించి ఒక్కొక్కరూ ఒక్కొక్క మెట్టుదగ్గర చాతనైనంత గంభీరంగా నిలబడివున్నారు. ఒక బందిపోటు దగ్గరికువెళ్ళి ఎందుకన్నామంచిదని కాస్తదూరంలోనే నిలబడి తుపాకీని పరిశీలిస్తుంటే ఇది వట్టి కట్టె తుపాకీ సార్! కావలిస్తే చూడండంటూ తుపాకీని నాకేఇచ్చేశాడు. అపుడు ధైర్యంగా దగ్గరకువెళ్ళి చూస్తుండగా నటరత్న, కళావాచస్పతి దర్శకరత్న కెమెరా దగ్గరకు వచ్చారు.

'సైలెన్స్! సైలెన్స్!' అంటూ సైలెన్స్ను చెడగొడుతూ అసిస్టెంట్స్ అరిచారు.

ఆ అరుపులకు ఆదరాబాదరాగా కట్టె తుపాకీని అతనికిచ్చేసాను. కానీ కంగారులో అదికిందపడింది ఇంకానయం ఎవరూ మావైపు చూడలేదు.

## పాతిక కాగడాలు

గుహలో ఒక గోడకు జగ్గయ్యను గొలుసులతో బంధించారు. మెట్లు మీదుగా ఎన్టీఆర్ దిగుతూ, జగ్గయ్యను చూసి, కట్లు విప్పమని అనుచరులకు పురమాయించి, మాట్లాడాలి. అదీ సన్నివేశం.

"ఆల్ లైట్స్!" మణిగారి కేక!

క్షణంలో సెట్ కళావంతమైంది. లైట్స్తోపాటు పాతిక కాగడాలు వెలిగాయి. పొగలు క్రక్కుతూ కాగడా చమురు వాసన్ని కూడా చక్కగా నేయిస్తుంది.

'ఎస్.రెడీ' అన్నారు దాసరి.

ఎన్టీఆర్ మెట్లపైకి వెళ్ళి నిలబడ్డారు. స్టార్ట్ అనబోయే సరికి, జగ్గయ్యగారి బాడ్జి వూడిపోయింది. కాస్ట్యూమర్ కంగారు పడుతూ వచ్చి, గబగబా సూదితో బాడ్జిని సరిగ్గా కుట్టేసాడు.

ఇంతలో దాసరి చురుకు దృష్టి జగ్గయ్యగారికి కుడివైపున వున్న స్తంభంపై పడింది. ఫ్లడ్ లైట్ కాంతిలో ధగధగా మెరుస్తుంది. ఆ షాట్ని అలానే తీస్తే, సినిమా చూసేటప్పుడు, ప్రేక్షకులకు అది సెట్టింగ్ అని, ఈజీగా తెలిసిపోతుంది.

ఆ మాటే దాసరి తన అసిస్టెంటుకు చెప్పి, ఆ లైట్ వెలుగును కాస్త కట్ చెయ్యమన్నారు.

'ఇలాగేనండి' అని ఆయన ఆదేశాన్ని ఆచరణలో పెట్టాడు అసిస్టెంట్.

## బొబ్బిలిపులి అసలు పేరు

ఎన్టీఆర్ సిద్ధంగా వున్నారు డైలాగుల్ని మననం చేసుకుంటూ

# స్టూడియో సంచారం

క్లాప్ కన్నుకొట్టి, కెమెరా కన్ను విప్పింది.

గుండెల్ని పిండే నిశ్శబ్దం. బరువుగా అడుగులు వేస్తూ, గంభీరంగా మెట్లు దిగుతున్నారు ఎన్టీఆర్. అనుచరులందరూ ఆయన కేసి ఆత్రుతతో చూస్తున్నారు. ఇంకా మూడుమెట్లు వున్నవనగా ఆగి, గొలుసులతో బంధించి వున్న జగ్గయ్యను చూసి, గొలుసుల్ని విప్పమన్నట్లు సౌంజ్ఞ చేసారు. అతికష్టంమీద బంధనాల్ని తొలగించాడు. అనుచరుడు. వెంటనే జగ్గయ్య ముందుకు

## సినిమా పాటూర్టూన్




ఇదే ఇదే ఇదే నా మొదటి అనుభవం'
ఎన్ని ఎన్ని జన్మలదో ఈ పరిచయం — వేటూరి



ఒక్క దూకు దూకారు. "బొబ్బిలి పులిని పట్టుకోడానికి వచ్చినవాడివి కట్టు దిట్టాలతో రావాలిగాని యిలావచ్చి పట్టుపడి పోయావేంటి గోపీనాధ్" అన్నారు ఎన్టీఆర్ హేళనగా!

"నువ్వు పట్టుకుంటావని నాకుతెల్సు. అందుకేవచ్చాను!" ఏ మాత్రం తొణక్కుండా అన్నారు జగ్గయ్య.

"గుడ్ నన్ను పట్టుకుందామని నువ్వెందుకు బయలుదేరావ్ ?" చేతులు కట్టుకుని అడిగారు ఎన్టీఆర్.

"నువ్వు చేస్తున్నది అన్యాయం కనుక ?" జగ్గయ్య శాంతమైన జవాబు.

"నేను చేస్తున్నది అన్యాయం అని ఎలా నిర్ణయించావ్ ?" బొబ్బిలిపులి ప్రశ్న.

"ఎందరో అమాయకుల్ని చంపావ్ కనుక ?" పోలీసు అధికారి స్థిరమైన జవాబువిని గర్జించింది బొబ్బిలిపులి. ఆ గర్జనకు క్షణకాలం కంపించిందా గుహ.

"మిస్టర్ గోపీనాధ్! నీకు తెలిసిన పరిధిలో నేను ఒక్క.... ఒక్క మనిషిని హత్యచేసానో చెప్పు.... నీకు పట్టుబడి, నీ మాటప్రకారం నీవెంటవస్తాను?" సవాల్‌చేసింది బొబ్బిలిపులి.

'కట్' అన్నారు దాసరి. వెంటనే 'వెరీగుడ్' అని కూడా అన్నారు ఆశించిన దానికన్నా ఎక్కువ ఎఫెక్టివ్‌గా వచ్చింది సీను.

—ఎల్యూ నారాయణరావ్

ప్రత్యేక ఛాయా చిత్రాలు: ఆర్. సంతోష్‌కుమార్



## బ్రాండ్ న్యూ పెయిర్

హిందీలో సిల్వర్ జూబిలీ జరుపుకున్న 'లవ్‌స్టోరీ'ని విజయనిర్మల తెలుగులో 'ప్రేమ సంకెళ్ళు' పేరుతో దర్శకత్వం వహిస్తూ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఆమె కుమారుడు నరేష్‌కుమార్ హీరో.

## ఫ్యూచర్ హోప్ ఆఫ్ ది ఇండస్ట్రీ !

నరేష్ సరసన నాయికగా యీ "ప్రేమ సంకెళ్ళు" చిత్రంలో మరొక సరికొత్త అమ్మాయిని ఎన్నికచేశారు. ఏక్టింగ్ కోర్స్‌లో శిక్షణ పొందిన యీ అమ్మాయి బొంబాయిలో వుంటున్నది.





# తారలతో సెట్స్ పైనా బయటా!



"రండి బ్రదర్!" అంటూ సాదరంగా ఆహ్వానించారు ఎన్.టి. అర్. ఆ రోజాయన ఎంతో కులాసాగా కనిపించారు. అంతకు ముందే ఆయన హైదరాబాద్ నుంచి వచ్చారు. ఫుల్‌స్లీవ్స్‌షర్ట్, వైట్ పాంటు వేసుకున్నారు.

మేము వెళ్ళేసరికి ఆయన ఆఫీసు ముందు వసారాలో అందంగా వరుసగా పేర్చిన 'అనురాగ దేవత' పోస్టర్ డిజైన్స్ పరిశీలిస్తున్నారు.

## జనవరి 9న 'అనురాగ దేవత'

"అనురాగ దేవత" చిత్రాన్ని జనవరి 9న విడుదలచేస్తున్నాము. చిత్రం చక్కగా వచ్చింది" అన్నారు, యన్.టి.ఆర్.

ఆయన దర్శకత్వంలో తయారవుతున్న "శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర" ప్రోగ్రెస్ గురించి అడిగినపుడు "షూటింగ్ డబ్బింగ్, రీ-రికార్డింగ్ అంత పూర్తి అయింది. ఒకరోజుమాత్ర పని వుంది. ట్రిక్‌షాట్స్ తియ్యాలి అని చెప్పారు.

ఈ చిత్రానికి సంబంధించి వేమన ఎపిసోడ్‌ను యీ మధ్య చిత్రీకరించారు.

వీరబ్రహ్మంగా యన్.టి.ఆ. సిద్ధయ్యగా బాలకృష్ణ నటిస్తున్న యీ చిత్రంలో రతి, కవిత, కాంచన, ప్రభ, సత్యనారాయణ, మిక్కిలినేని, ముక్కామాల, కాశీనాథ్ తాతా, చలపతిరావు తక్కిన ముఖ్యపాత్రధారులు. మాటలు: కొండవీటి వెంకటకవి, సంగీతం: సుసర్లదక్షిణామూర్తి, కెమెరా: నందమూరి మోహనకృష్ణ, నిర్మాత: హరికృష్ణ.

## స్వీయ దర్శకత్వంలో రెండు చిత్రాలు

తమ స్వీయ దర్శకత్వంలో 1982 మార్చి నుంచిరెండుచిత్రాల నిర్మాణం తలపెట్టినట్లు యన్.టి. అర్. చెప్పారు. అందులో మొదటిది చండశాసనుడు. ఈచిత్రంలో మేనమామ, మేనల్లుడుగా ఆయన ద్విపాత్రాభినయం చేస్తారు. శారద మేనమామకు చెల్లిగా, మేనల్లుడికి తల్లిగా నటిస్తుంది. గ్లామర్ హీరోయిన్‌గా నూతన నటిరాధ-తక్కిన ముఖ్య పాత్రల్లో జగ్గయ్య, సత్యనారాయణ, రావుగోపాలరావు, నూతనప్రసాద్ వున్నారు. రచన: పరుచూరి గోపాలకృష్ణ, సంగీతం: చక్రవర్తి, కూర్పు: రవి, కెమెరా: నందమూరి మోహనకృష్ణ, నిర్మాత: హరికృష్ణ.

రెండవది: "పుణ్యదంపతులు యన్. టి. ఆర్. సినీ ఎంటర్ ప్రైసెస్ పతాకంపై నిర్మించే యీ చిత్రంలో "మాతో పాటు జయంతి, అల్లురామలింగయ్య నటిస్తారు" అన్నారు, యన్. టి. ఆర్. డి. వి. నరసరాజు రచన చేశారు. తొలిసారిగా నరసరాజు గారు యిందులో రెండు పాటలు కూడా రాయటం ఒక విశేషం.

## నో డూప్


ఏ.వి.యం.లోని మూడవ ఫ్లోర్‌లో నరనారాయణ కంబైన్స్ వారి "డాక్టర్-సినీ యాక్టర్" షూటింగ్ జరుగుతోంది. సెట్లో కృష్ణ వున్నారు. తీయబోయే

షాట్ గురించి దర్శకురాలు శ్రీమతి విజయనిర్మల ఆయనకేదో ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నారు. మమ్మల్ని చూడగానే-

"ఇందులో నో డూప్. ఇద్దరు కృష్ణగార్లు నటించినట్లు కనిపిస్తుంది", అన్నారామె. ఈ చిత్రంలో కృష్ణ- "డాక్టర్-సినీ యాక్టర్"గా రెండు భూమికల్లో కనిపిస్తారు. ఆ యిద్దరు కృష్ణలూ కలుసుకొనే సన్నివేశం తీస్తున్నారామె, ఆ రోజు.

## కొత్త జంటతో "ప్రేమ సంకెళ్ళు"

హిందీలో సిల్వర్ జూబిలీ జరుపుకున్న "లవ్ స్టోరీ" చిత్రాన్ని దక్షిణాది భాషల్లో



## మోహన్ కుమార్


పునర్నిర్మించేందుకు హక్కులు కొన్నారు-శ్రీమతి విజయనిర్మల. ఆ చిత్రాన్ని "ప్రేమ సంకెళ్ళు" పేరుతో తెలుగులో నిర్మిస్తూ ఆమె దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీమతి విజయనిర్మల కుమారుడు నరేష్‌కుమార్ అందులో హీరో

హిందీలో కుమార్ గౌరవ్ వేసిన వేషాన్ని తెలుగులో నరేష్ కుమార్ పోషిస్తాడు. అతను మంచి డాషింగ్ నేచర్ వున్న బ్రాండ్ న్యూ హీరో. 5 అడుగుల 10 అంగుళాల ఎత్తు, చక్కని పర్సనాలిటీతో ప్లస్ టూ చదువుకుంటున్న 18 ఏళ్ళ ఈ యువకుడు కుమార్ గౌరవ్ కన్నా ఎంతో బాగుంటాడు. కార్ డ్రైవింగ్, మోటార్ సైకిల్ డ్రైవింగ్, హార్స్ రైడింగ్, స్విమ్మింగ్ అన్నీ తెలిసిన నరేష్‌కి సినిమాలలో నటించాలనే ఉత్సాహం అమితంగా వున్నది.

తన కెరీర్‌లో తను పెర్‌ఫెక్ట్ కావడంకోసం "హీరాలాల్ గారి దగ్గర డాన్స్, దర్శక రచయిత కె. వరప్రసాద్‌రావు గారి వద్ద ఏక్టింగ్, డైలాగ్ కోచింగ్ తీసుకుంటున్నాను" అన్నాడు నరేష్

* * *






తెలుగునుంచి హిందీకి

"మేఘసందేశం—నా 100వ చిత్రం కావాలని కోరుకుంటున్నాను" అన్నది జయప్రద.

"ఎందుకని?"

"అది నాగేశ్వరరావుగారి 200వ చిత్రం. దాసరిగారి 60వ చిత్రం. కళాత్మకమైన చక్కని అంశాలు కలిగిన ఆ చిత్రం నా 100వ చిత్రం కావాలనుకోవడంలో నాకు ఆనందం వుంది" అన్నదామె సమాధానంగా.

## రాజేష్‌ఖన్నా సరసన

జయప్రద నటించిన హిందీ చిత్రం 'సర్‌గమ్' (సిరిసిరిమువ్వ) ఉత్తర భారతమంతటా రజతోత్సవాలు జరుపుకుంది. ఆ చిత్రం విజయంతో ఆమెకు హిందీ మార్కెట్ కూడా పెరిగింది. ప్రస్తుతం జయప్రద నటిస్తున్న రెండు హిందీ చిత్రాలు నిర్మాణం పూర్తి చేసుకుని విడుదలకు ముస్తాబులు సంతరించుకుంటున్నాయి. వీటిలో ఒకటి; డైరెక్టర్ శ్రీధర్ గారి 'దిల్ ఎ నాదాన్' రెండవది; బావ్‌రీ (రిథిమ్ ఆఫ్ ఎమోషన్స్) త్రిలోకచందర్ దర్శక

"ఈమధ్య జయప్రదకి హిందీపరిశ్రమకి ఉన్నసంబంధం చూస్తే మరోతార తెలుగు తెరనుండి మాయమయి పోతుందేమోననే అనుమానం తప్పకుండా వస్తుంది"



జయప్రద నటిగా యివాళ ఎంతో ఎదిగింది. తిలక్‌గారి 'భూమికోసం' చిత్రంలో 'చెల్లి చెంద్రమ్మ'గా చిన్న వేషంలో పరిచయమై, ఆ తర్వాత 'అంతులేనికథ' (కె. బాలచందర్), 'సిరిసిరిమువ్వ' (కె. విశ్వనాథ్), 'అడవి రాముడు' (కె. రాఘవేంద్రరావు), 'సీతారాములు' (దాసరి నారాయణరావు) చిత్రాలలో అసాధారణ వేషాలను పోషించి అందర్నీ మెప్పించి అగ్రశ్రేణి నటి అయింది.

అంతులేనికథలో అతిక్లిష్టమైన పాత్రయిచ్చి జనరంజకంగా నటింపచేసి, జయప్రదలో ప్రతిభ వుందని బాలచందర్ నిరూపించారు. సిరిసిరిమువ్వలో ఆమెను మూగగా, ముగ్ధగా, శిల్పంలా మలిచారు విశ్వనాథ్. అడవిరాముడులో కమ్మర్షియల్ హీరోయిన్‌ను చేశారు రాఘవేంద్రరావు. సీతారాములులో నటిగా ఆమెలోని ప్రజ్ఞాపాటవాలను వెలికి తీసుకొచ్చారు దాసరి నారాయణరావు.


త్వంలో తయారైంది. మొదటి చిత్రంలో రాజేష్‌ఖన్నా రెండవ దాన్లో రాకేష్ రోషన్ ఆమె సరసన నాయకులు.

### ఖయ్యాం ప్రశంస

బాంవ్‌రీ చిత్రం చూస్తూ సంగీత దర్శకుడు ఖయ్యామ్ జయప్రద నటన గురించి ఎంత ఇన్‌స్పైర్ అయ్యారంటే—ఆయన మాటలు యధాతధంగా వినండి:

"Jaya Prada has given a world class performance. Only Jaya Prad: was fit enough to play this role which called for an actress of his torical talent."

ఒక గొప్ప సంగీత దర్శకుణ్ణే ఆ పాత్ర పోషణలో జయప్రద అంతగా కదిలించ గలిగిందంటే మామూలు ప్రేక్షకులు ఇంకెంతగా మూవ్ అవుతారు?








దిల్ ఎ నాదాన్, బాంవ్‌రీ చిత్రాలు రష్ స్టేజిలోను, రీ-రికార్డింగ్ స్టేజిలోను చూసిన వారంతా జయప్రద నటనను మెచ్చుకోవడం, ఆమెకు అనేక హిందీ చిత్రాలలో నటించే అవకాశాలు రావడం గమనార్హం.

"ఈ మధ్యనే ఐదు హిందీ చిత్రాల్లో నటించడానికి అంగీకరించాను," అన్నది జయప్రద.

ఆ అయిదు చిత్రాలు పెద్ద బేనర్స్, పెద్ద హీరోలు, పెద్ద దర్శకులు తీస్తున్నవే, వాటిలో ఒకటి: సోహన్‌లాల్ కన్వర్ దర్శకత్వం

వహిస్తున్న "పాపి పేట్ కి సవాల్." నాయకులు రాజేష్‌ఖన్నా, శతృఘ్నసిన్హా. 2) రాజ్‌కుమార్ కోహ్లి దర్శకత్వం వహించే "నౌకర్ కి బీవి". ధర్మేంద్ర నాయకుడు 3) కె. విశ్వనాథ్ దర్శకత్వంలో రాకేష్ రోషన్ స్వంత చిత్రం అతనే హీరో 4) దాసరి నారాయణరావు దర్శకత్వంలో రూపొందే "బసంత్ గీత్" చిత్రం. 5) ఎన్. సి. సిప్పీ హృషీకేష్ ముఖర్జీ దర్శకత్వంలో నిర్మించే చిత్రం. కమలహాసన్ నాయకుడు..





## తెలుగు తర్వాత హిందీ

"కొంపతీసి తెలుగు చిత్రాలను వదిలేసి హిందీ చిత్ర సీమలో స్థిరపడిపోయే ప్రమాదం లేదు కదా ?" అన్నాను.

"నో. నో...నెవ్వర్ ....తెలుగు నా మాతృ భాష....తెలుగు చిత్రాల్లో నటిస్తూనే, హిందీ చిత్రాలకు కాల్షీట్స్ యిస్తాను. ముందు తెలుగు, తర్వాత హిందీ" అన్నదామె, తన మాతృభాషా చిత్రాలపైన గౌరవం వ్యక్త పరుస్తూ.



మేఘసందేశం, కృష్ణార్జునులు, నివురు గప్పిన నిప్పు, జగన్నాథరథచక్రాలు, స్వయంవరం, చంద్ర సిసీ ఆర్ట్స్, మధురస్వప్నం, గోల్కొండఅబ్బులు, తల్లీకొడుకులఅనుబంధం చిత్రాలలో ప్రస్తుతం నటిస్తున్న జయప్రదకు ఇంతవరకు దాదాపు 98 చిత్రాలు పూర్తిఅయ్యాయంటే ఆశ్చర్యం వేస్తుంది.

## నూరివ చిత్రం

—ఆరేళ్ళ కాలంలో సగటున ఏడాదికి 15 చిత్రాల్లో నటించిందంటే ఆశ్చర్యపడొచ్చుగాని, శ్రీయుతులు అక్కినేని, దాసరిగార్ల ప్రిస్టేజి చిత్రంగా విడుదలకానున్న 'మేఘసందేశం చిత్రాన్ని కళాత్మక విలువలు, తనకి చక్కని పెరఫార్మెన్స్ వేల్యూవున్న ఆ చిత్రాన్ని తన ప్రిస్టేజి (100 వ) చిత్రంగా జయప్రద తీసుకోవడంలో ఆశ్చర్యపడాల్సిందేమీలేదు. —మోహన్ కుమార్

తెలుపునలుపు ఫొటోలు సంతోష్‌కుమార్ ❀ కలర్ ఫొటో రాజ్‌కమల్ కారీస్‌వారి సౌజన్యంతో

కొత్త సినిమా

# నాయుడుగారబ్బాయి

అనగనగా ఓ ఊరు. ఆ ఊరిలో ఓ పెద్ద భవనం. ఆ భవనానికి అధిపతి రాఘవనాయుడుగారు (కాంతారావు). కుటుంబరావు (అల్లు రామలింగయ్య) నాయుడుగారి దగ్గర మేనేజర్‌గా పని చేస్తుంటాడు. అతని భార్య తాయారమ్మ (సూర్యకాంతం) కూడా అక్కడే వుంటుంది.

నాయుడుగారికి భార్య చనిపోయింది. కానీ అంతులేని ఆస్తి ఐశ్వర్యాలు ఉన్నాయి. ఆ ఆస్తికి వారసుడు అయిన తన కుమారుడు రాజశేఖర్‌తోపాటు—

కుటుంబరావు కొడుకు సూరిబాబును కూడా సమానంగా చూసుకునేంత విశాల హృదయం నాయుడుగారిది.

చిన్నపిల్లలు ఇద్దర్నీ ఎంతో ప్రేమగా పెంచేవారు నాయుడుగారు.

ఆయన మంచిమనసు తెలిసిన ఆ ఊరి ప్రజలందరికీ నాయుడుగారంటే ఎంతో గౌరవం, అభిమానం ఉన్నాయి.


ఇంతలో గవర్నమెంట్ వారి గెస్ట్‌హౌస్‌లో చాలా ఏళ్ళు విశ్రాంతి తీసుకొని, జైలు తలుపులకు, కిటికీలకు ఊచలెన్నో నిద్రలో లేపి అడిగినా టక్‌మని సమాధానం చెప్పగల అనుభవజ్ఞుడు నాగరాజు (రావు గోపాలరావు) నేరుగా నాయుడుగారింట్లో వుంటున్న తన అక్క తాయారమ్మని కలుసుకొని.... అక్కడ తాయారమ్మ అనుభవిస్తున్న ఆస్తి, ఐశ్వర్యం అంతా చూసి మతి పోగొట్టుకొని. నాయుడుగారిని చంపేస్తే ఆ ఆస్తి అంతా తమకే దక్కుతుందని చెల్లెల్ని ఒప్పించి, తెలివిగా నాయుడుగారిని చంపి, నాయుడుగారు మామూలుగా చనిపోయినట్లుగా ఆ ఊరి జనాన్ని నమ్మిస్తాడు.

నాయుడుగారి అస్థికలను అన్ని పుణ్య నదులలోను కలిపి వస్తానంటూ చెల్లెలు తాయారమ్మను, చిన్నపిల్లలయిన రాజశేఖర్‌ను, సూరిబాబును తీసుకొని తీర్థయాత్రలకు బయలుదేరి

దారిలో శ్రీశైలం అడవులలో ఓ పాడుపడిన బావిలో నాయుడుగారబ్బాయి రాజశేఖర్‌ను పారేసి- కుటుంబరావు, తాయారమ్మల కొడుకు సూరిబాబును ఓ పట్నంలోని కాన్వెంట్‌లో చేర్పించి- ఊర్లోకి వచ్చి సూరిబాబు చచ్చిపోయాడని, రాజశేఖర్ క్షేమంగా కాన్వెంట్‌లో చేరాడని అందర్నీ నమ్మిస్తాడు నాగరాజు.

బావిలోపడిన రాజశేఖర్‌ను నాటకాలు ఆడించే శరభయ్య కాపాడి చంద్రం అని పేరుపెట్టుకొని పెంచుకుంటాడు. చంద్రం





ఆ నాటకాల కంపెనీలో పెరిగి పెద్దవాడయి ఆ నాటకాల కంపెనీకి నాయకుడు అవుతాడు.

ఎప్పుడూ ఎంతో ఉత్సాహంతో ఆడుతూ పాడుతూ అందర్నీ ఆనందింపజేయడమే కాక—ఎక్కడ అన్యాయం జరుగుతున్నా ప్రాణాలకు తెగించి పోరాడి విజయం సాధిస్తుంటాడు.

చంద్రంతో పాటు ఆడుతూ పాడుతూ బావా—బావా అంటూ ఎంతో చనువుగా ఉంటుంది. గౌరి.


ఓ సారి శరభయ్యకు జబ్బు చేస్తే డాక్టర్‌ను తీసుకువెళ్ళడానికి తప్పనిసరి పరిస్థితులలో అదే రోడ్డులో ఒంటరిగా కారు డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్న మాధవి అనే అమ్మాయి కారును బెదిరించి ఆపి—

ఆ కారులో డాక్టర్‌ను తీసుకువెళ్ళి శరభయ్యకు ట్రీట్‌మెంట్ యిప్పించి శరభయ్యను బ్రతికించుకుంటాడు చంద్రం.

మాధవికి పరిస్థితి అర్థమవుతుంది. ఆ విధంగా చంద్రం—మాధవిల పరిచయం మొదలవుతుంది.

అమెరికాలో పై చదువులు ముగించుకున్న కుటుంబరావు కొడుకు సూరిబాబు నాయుడు గారబ్బాయి రాజశేఖర్‌గా ఇండియాకు తిరిగివస్తాడు.

నాలుగురోడ్ల జంక్షన్ లో కల్లుకొట్టు నడుపుకుంటూ బ్రతికిన ఒకప్పటి నాగమ్మ యిప్పుడు మహిళా మండలి ప్రెసిడెంట్ నందివర్ధనంగా మారి ప్రెస్టేజ్—ప్రెస్టేజ్ అంటూ వచ్చీరానీ ఇంగ్లీషుతో అందర్నీ బాధపెడుతూ తన కుమార్తె మాధవికి రాజశేఖర్‌కు పెళ్ళి చేయడానికి ప్రయత్నం చేస్తుంది. నందివర్ధనం భర్తకు భార్య ప్రవర్తన నచ్చకపోయినా, చేసేది ఏమీలేక భార్య చెప్పినట్లుగా ఉంటాడు. ఇతను కనిపించిన ప్రతివాడిని ఓ రూపాయి యిస్తాను ఒంగరా అంటూ వెంట పడుతూ ఉంటాడు. అమ్మ బాబోయ్ ఒంగితే నువ్వు ఏం చేస్తావో మాకు తెలుసు అంటూ అందరూ పారిపోతుంటారు. అయినా ఏదో విధంగా తన కోరిక తీర్చుకుంటూ ఉంటాడు.



రాజశేఖర్ ఇండియాకువచ్చిన శుభసందర్భంలో చంద్రం బృందం నాట్యప్రదర్శన ఇస్తారు. ప్రదర్శన అనంతరం రాజశేఖర్ చంద్రం మీదికి మనీపర్స్ విసిరి కొడితే ఆ పర్స్‌లో ఉన్న డబ్బులో తన ప్రోగ్రాం ఎంతకు ఒప్పుకున్నాడో అంత డబ్బే తీసుకొని మిగతా డబ్బు ఆ పర్స్‌లోనే ఉంచి....ఆ పర్స్‌ను తిరిగి రాజశేఖరం మొఖం మీదకు విసిరి కొడతాడు చంద్రం.

ప్రోగ్రాం చూడటానికివచ్చిన మాధవిని చంద్రం నిజాయితీ ఆకర్షిస్తుంది.

రాజశేఖర్ గౌరవార్థం నందివర్ధనం ఏర్పాటుచేసిన ఓ పార్టీలో మాధవిని రాజశేఖర్ రేప్ చేయడానికి ప్రయత్నిస్తే చంద్రం రాజశేఖర్‌ను చితకబాది మాధవిని క్షేమంగా తీసుకువెళ్ళి వాళ్ళఇంట్లో వదిలి పెడతాడు.

నందివర్ధనం యింటికి వచ్చిన చంద్రాన్ని అవమానిస్తుంది. చంద్రం బాధపడతాడు. మాధవి చంద్రం దగ్గరకు వెళ్ళి క్షమించ

మని అడుగుతుంది. ఇద్దరి మనసులు కలుస్తాయి. ఇద్దరూ ఆనందంగా పాడుకుంటారు.

చంద్రం మాధవితో ఆనందంగా కలిసితిరగడం గౌరిచూసి నాకెందుకు అన్యాయం చేశావ్! అని నిలదీసి అడుగుతుంది చంద్రాన్ని. "నిన్నెప్పుడూ నేను ఆ దృష్టితో చూడలేదు" అంటాడు చంద్రం.

చంద్రం—మాధవిల ప్రేమాయణం గురించి తెలుసుకున్న రాజశేఖరం, నాగరాజులు—చంద్రాన్ని హత్య చేయడానికి ప్రయత్నం చేస్తారు. కానీ గౌరి చంద్రాన్ని కాపాడుతుంది. గౌరి మనసు చంద్రానికి అర్థం అవుతుంది. చంద్రాన్ని "బాధపడవద్దు మాధవికి అన్యాయం జరగకుండా చూడు" అని బ్రతిమాలుతుంది గౌరి.

నందివర్ధనం మాధవి పెళ్ళి రాజశేఖరంతో నిశ్చయిస్తుంది. ముహూర్తంసమయానికి చంద్రం, మాధవిలు తప్పతాగి

"చుక్క వేసానంటే చిన్నా పెద్దాతేడాలేదురా నాన్నా!" అంటూ చిందులు తొక్కేసరికి....ఈతాగుబోతు సంబంధం మనకొద్దు అంటూ రాజశేఖరం బంధువులు రాజశేఖరాన్ని తీసుకు వెళ్ళిపోతారు. తాగినట్లుగా నటించి పెళ్ళి చెడగొట్టినందుకు చంద్రం మాధవిలతో పాటు మాధవితండ్రి కూడా ఆనందిస్తాడు.

చంద్రం చేసిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న కక్షతో రాజశేఖర్ గౌరిని రేప్ చేస్తాడు.

గౌరి ఆ విషయం చంద్రంకు చెప్పిబావురుమంటుంది. విషయం తెలుసుకుని చంద్రం ఆవేశంతో రెచ్చిపోతాడు. రాజశేఖర్ దగ్గర కెళ్ళి నిన్ను చంపాలంటే నిముషంలో చంపగలను—కానీ నిన్ను చంపితే మా గౌరి విధవ అవుతుంది — అని తెలియచెప్పి నీ చేతితోనే గౌరిమెడలో తాళి కట్టిస్తానని శపథం చేస్తాడు.

తనబ్రతుకు బాగుపడాలంటే చంద్రం మాధవిలపెళ్ళి జరగా





లంటుంది గౌరి. గౌరియిష్ట ప్రకారం చంద్రం మాధవిలు గుడిలో పెళ్ళి చేసుకోబోతారు.

నాగరాజు అంతకుముందే చంద్రంకు పెళ్ళయిందని సాక్ష్యలతో పదిమందిలో నమ్మించి పెళ్ళి చెడగొడతాడు. చంద్రం నాగరాజు కుట్రను అర్థం చేసుకుంటాడు.

అందరూ మందు తక్కువయితే స్పృహతప్పి పడిపోతారు. కానీ కుటుంబరావుకు మందులేకపోతే బుర్రలో బల్బు వెలగదు. మనిషిలో శక్తి ఉండదు. మందు నోట్లోపడక ఒళ్ళుతూలి రోడ్డుమీద ఓ అమ్మాయిమీదపడితే.... రోడ్డుమీద పోగయిన జనం కుటుంబరావును కొట్టబోతుంటే— ఆ దారిలో వెళ్తున్న నందివర్ధనం మొగుడు.

"అయ్యో వీడు తాగకపోతే మనిషికాడు" అంటూ కుటుంబరావు పరిస్థితి ప్రజలకు వివరంగా చెప్పి కుటుంబరావును తన కారులో ఎక్కించుకొని తీసుకెళ్తాడు.

కుటుంబరావు ద్వారా తనే నాయుడుగారబ్బాయిని అన్న నిజాన్ని తెలుసుకుంటాడు. అక్కడ రాజశేఖర్ కన్నతల్లినే ఆయాలాగా — పనిమనిషిగా చూస్తుంటే ఆ బాధను భరించలేకపోతుంది తాయారమ్మ.

ఈలోగా నేనే సూరిబాబునంటూ ఆ యింట్లో మారువేషం



వేసుకొని ప్రవేశించి, మాధవికి నీకు పెళ్ళిచేస్తానని రాజశేఖర్‌కు మాటయిచ్చి రాజశేఖర్ ఫ్రెండ్ అయిపోతాడు చంద్రం.

అసలు సూరిబాబు మనకళ్ళముందే రాజశేఖర్ పేరుతో ఉండగా ఈ నకిలీ సూరిబాబుగాడెవడు? అని గింజుకుంటాడు నాగరాజు.


మాధవిని రాజశేఖర్‌తో పెళ్లికి అంగీకరించమని చెప్పి, ముహూర్తం సమయానికి తానువచ్చి తాళికడతానని చెపుతాడు చంద్రం. నకిలీ సూరిబాబుగాడు నాటకాల్ని చంద్రం ఒకడే అని తెలుసుకున్న నాగరాజు దొంగదెబ్బతీసి చంద్రాన్ని బంధిస్తాడు.

చంద్రం తన నేస్తం గుబ్బుల సహాయంతో తిరిగి భవనానికి వచ్చి రాజశేఖర్‌కు బుద్ధివచ్చేలా చేసి గౌరి మెడలో తాళికట్టించి తానుమాధవిని పెళ్ళిచేసుకొని తనే నాయుడుగారబ్బాయి నన్న నిజాన్ని సాక్ష్యాధారాలతో నిరూపిస్తాడు.

పాత్రధారులు: నటశేఖర కృష్ణ, రంగనాథ్, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, కాంతారావు, మిక్కిలినేని, అంబిక, కవిత, సూర్యకాంతం, సుకుమారి, నాగేష్.

కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: దాసరి నారాయణరావు; సంగీతం: చక్రవర్తి; ఫొటోగ్రఫీ: లక్ష్మణ్ గోరే; కళ: కొండపనేని రామలింగేశ్వరరావు; దర్శకత్వం: బి. వి. ప్రసాద్; నిర్మాతలు: ఎన్. రామలింగేశ్వరరావు, బి. వి. ఆర్, ఎ. గోపీనాధ్: సమర్పణ: రాజీవి ఫిలింస్.

✱ ✱ ✱








ఏ జీవితంలో మధ్య తరగతి వాడి పరిస్థితి ఎలా ఉంటుందో సినీ జీవితంలో వర్ధమాన తార పరిస్థితికూడా అలాగే వుంటుంది.

సినీ పరిశ్రమ అభిరుచి తగ్గట్టుగా తాను మసలుకోవడం అలవాటుచేసుకోవాలి. ఆ కోరికే కలిగింది పద్మలో. పద్మకు ఇప్పుడు ఇరవయ్యేళ్ళు. ఇరవయ్యేళ్ళ పద్మ ఇప్పుడు 'జయశీల'గా మారింది.

చిన్నప్పుడువేసిన నాటకాలు తనకు ప్రేరణ. వారువీరు మెచ్చుకుంటే చూపు మద్రాసుపైన పడింది.

"ప్రేక్షకులమీద నాకెంతో నమ్మకముంది. గ్లామర్, టేలంట్ ఉన్న తారలను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు" అంటుంది జయశీల.

"ఏ పాత్రయినా వేస్తాను. పైకి రావలసిందాన్నికదండీ! ఈ స్థితిలోనే మనని మనం మరచిపోవాలి" అంటుంది జయశీల.

"మంచి పాత్రలొస్తే తప్పకుండా నా టేలెంటునే నిరూపించుకుంటాను" అంటుంది ఆ మాటల్లో ఇంకా ఆశచచ్చిపోలేదనిపిస్తుంది.

తనని నటిగా గుర్తించే పాత్రనిచ్చిన నిర్మాత, నటుడు మాదాల రంగారావుగారికి ఎంతో ఋణపడి ఉన్నానంటుంది.


పరిశ్రమ కొందరికే పరిమితం కాదు. ఎంతోమందిని తనలో ఇముడ్చుకున్నది. ఆ అవకాశంలో జయశీలకూడా పైకి వస్తుందని ఆశిద్దాం.

—శశిమోహన్

* * *

Edited and published by T. Chandrasekhar Reddy, on behalf of Deccan Chronicle from 36, Sarojini Devi Road, Secunderabad — 500 003.
Printed at Shilpi Graphics Pvt. Ltd., Secunderabad — 500 003.




మురళీమోహన్ నటించిన
100వ చిత్రం
విజయభేరి ఆర్ట్ మూవీస్
వారాలబ్బాయి
నిర్మాత
మాగంటి వెంకటేశ్వరరావు
మాటలు
రాజాచంద్ర
సంగీతం: చక్రవర్తి

ANDHRA BHOOMI CINEMA PATRIKA Regd. No: H/SD-89.

నటసామ్రాట్ డా॥ అక్కినేని నటించిన

దాసరి నారాయణరావు



దాసరి నారాయణరావు
సమర్పించు

VEERA RANI ENTERPRISES

వీరరాణి ఎంటర్‌ప్రైజెస్

# రాగదీపం

సంగీతం: చక్రవర్తి ఫోటోగ్రఫీ: సెల్వరాజ్ నిర్మాత: కొడాలి బోసుబాబు

సాయికృష్ణ

THARAKAPRABHU ADS

Printed at Shilpi Graphics (P) Ltd., Secunderabad, Phone 75675.